# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, 29 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




## నితీశ్ ది వారియర్

క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు సమర్థంగా ఎదుర్కొని నిలబడి పోరాడే వాడిని వారియర్ అని పిలుస్తారు. ఈ మాట మన తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. బులెట్స్‌లా దూసుకొస్తున్న ఆసీస్ పేసర్ల బంతులను చీల్చి చెండాడి వీరోచిత శతకంతో మెరిసిన నితీశ్ మెల్‌బోర్న్ గడ్డపై రియల్ వారియర్ అనిపించుకున్నాడు. ఈ శతకం నా కెరీర్‌లో మరిచిపోలేనిది. నా ఇన్నింగ్స్‌కు అండగా నిలిచిన సుందర్‌కు కృతజ్ఞతలు. మ్యాచ్‌కు హాజరైన నా తండ్రి సంతోషాన్ని నా కళ్లతో చూశాను'



## రైతుభరోసాకు గరిష్ఠం.. ఏడున్నర ఎకరాలు!


**సంక్రాంతి తరువాత అన్నదాతల ఖాతాల్లో జమ**
**విధివిధానాలు ఖరారు చేసిన మంత్రివర్గ ఉపసంఘం**
**కటాఫ్‌లో కొంత మార్పులకు అవకాశం**

**హైదరాబాద్, డిసెంబర్ 28:** రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు ఎదు రుచూస్తున్న రైతుభరోసా సంక్రాంతి పండు గ తరువాత ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. గత ప్రభుత్వ తరహాలో కాకుండా సాగుచేసిన భూము లకే ఇవ్వాలని, అదీ ఏడున్నర ఎకరాల లోపున్న రైతు లకే ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. పీఎం కిసాన్ యోజన తరహాలోనే రైతుభరోసా అమలు చేసేందుకు కుటుంబాలను యూనిట్‌గా తీసుకుని పంపిణీ చేయనున్నట్టు తెలిసింది. నిజమైన రైతులకే సాయం అందించాలని, ఇందుకోసం సాగు చేయ కుండా పట్టా పాస్‌బుక్కులు కలిగిఉన్నవా రందరిని జాబితా నుంచి తొలగించనున్నది. గత ప్రభుత్వం రైతు బంధు నిధులను దుర్వినియోగం చేసిందన్న రేవంత్‌రెడ్డి సర్కార్.. తమ పాలనలో అలాంటివి జరుగకుండా ఉండేలా విధివిధానాలు ఖరారు చేసేందుకు ఆరు నెలల కితం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపసంఘం సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి వేలాది మంది రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ఇటీవల పెట్టుబడి సాయానికి సంబం ధించిన నిబంధనలు సిద్ధంచేసినట్లు - మిగతా 2వ పేజీలో

# కేటీఆర్‌కు పిలుపు

## ఫార్ములా ఈ-రేస్ కేసులో.. ఏసీబీ కంటే ముందుగానే ఈడీ దూకుడు

- **జనవరి 7న విచారణకు రావాలని నోటీసులు**
- **2న అర్వింద్‌కుమార్, 3న బీఎల్ఎన్ రెడ్డి..**
- **ఈ ఇద్దరి విచారణ తరువాత పరిస్థితిని అంచనా వేసుకోనున్న కేటీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 28:** ఫార్ములా ఈ-రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అరెస్టుపై గత కొన్ని రోజులుగా ఊహాగానాలు నడుస్తున్న వేళ, ఏసీబీ కేసుతో వాటికి బలం ఏర్పడింది. అయితే, ఏసీబీ ఆయనకు నోటీసులు అందిస్తుందని చర్చ జరుగుతున్న వేళ డిసెంబర్ 31 వరకు తనను అరెస్టు చేయకుండా కేటీఆర్ కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వులతో తాత్కాలిక ఉపశమనం పొందారు. అయితే ఇదే సమయంలో ఏసీబీని మించిన దూకుడుతో ఈ కేసులో కేటీఆర్‌కు ఈడీ నోటీసు లు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నది. ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2న అర్వింద్, 3న రెడ్డి విచారణకు రావాలని వారికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీ లాండరింగ్ చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ విచారిస్తోంది. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసుకు సంబంధించిన వివరాలను ఏసీబీ అధికారులు ఈడీకి అందజేశారు. ఆర్థిక శాఖ రికార్డులు, హెచ్ఎండీఏ చెల్లిపుల పూర్తి వివరాలతో పాటు హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలు, ఎఫ్ఐఆర్ కాపీని ఏసీబీ.. ఈడీ అధికారులకు ఇచ్చింది. కాగా.. ఫార్ములా ఈ-రేస్ ఒప్పందాలతో మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వానికి నష్టం కలిగించటం ద్వారా నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని హైకోర్టులో ఏసీబీ శుక్రవారం కౌంటర్ సమర్పించిన సంగతి తెలిసిందే. క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా చెల్లింపులు చేయాలని కేటీఆర్ ఆదేశించడం నిబంధనలకు విరుద్ధమని ఏసీబీ తన కౌంటర్ పిటిషన్‌లో పేర్కొంది. విదేశీ సంస్థకు అనుమతి లేకుండానే రూ.54 కోట్లకు పైగా చెల్లించినట్లు అధికారులు చెప్పారని.. తద్వారా హెచ్ఎండీఏపై రూ.8 కోట్లకు పైగా భారం పడిందన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలుతోనే.. అసంబద్ధ కారణాలతో కేసు కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించడం దర్యాప్తును అడ్డుకోవటమేనని అధికారులు తెలపడం చూస్తుంటే ఏసీబీ సైతం ఈ కేసు విషయంలో చాలావేగంగా ముందుకు కదులుతున్నట్లుగా అర్థం అవుతోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ అప్రూవర్‌గా మారనున్నారనే అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అప్పటి మున్సిపల్ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశాల మేరకు తాము నడుచుకున్నట్లుగా ఆయన ఏసీబీకి ఇప్పటికే సమాచారం అందించారని చర్చ జరుగుతోంది.

### జనవరి 7 నాటికి ఓ అంచనా...


ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ జనవరి 2న, హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డికి జనవరి 3న హాజరుకావాలని ఈడీ నోటీసులు ఇవ్వడంతో.. ఈ ఇద్దరి విచారణ తర్వాత పరిణామాలను అంచనా వేసుకునేందుకు ప్రధాన నిందితునిగా ఉన్న కేటీఆర్‌కు అవకాశం దొరుకుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఏసీబీ వ్యవహరిస్తున్న దూకుడు చూస్తే, డిసెంబర్ 31 వరకు కేటీఆర్ అరె స్టు కాకుండా కోర్టు నుంచి తెచ్చుకున్న ఆదేశాలు ముగిసిన వెంటనే ఏసీబీ మరింత వేగంగా అడుగులు వేస్తుందని భావిస్తున్నారు. ఈడీ నోటీసులు ఇచ్చిన జనవరి 7లోపే ఈ కేసులో - మిగతా 2వ పేజీలో

## ఆర్ఆర్ఆర్‌కు గుడ్‌న్యూస్

# ఉత్తరభాగానికి టెండర్లు

### 161.5 కి.మీ మేర పనులకు రూ. 7,104.06 కోట్లతో..

**హైదరాబాద్, డిసెంబర్ 28:** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంపై కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ టెండర్లను జారీచేసింది. సుమారు 161.5 కిలోమీటర్లుల మేర ఉత్తరభాగం ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి టెండర్లను పిలుస్తూ శనివారం నిర్ణయం తీసుకుంది. 4 లైన్ల ఎక్స్‌ప్రెస్ రహదారిగా ఈ రోడ్డును నిర్మించనున్నట్లు టెండర్ నోటీసులు స్పష్టంచేసింది. రూ. 7,104.06 కోట్లకు టెండర్లు పిలిచిన కేంద్రం.. అందుకు అవసరమైన నిధులను విడుదలచేస్తూ ఆదేశాలు జారీచేసింది. రెండేళ్లలో ఈ రోడ్డు పనులు పూర్తిచేయాలని నిబంధన విధించింది. ఉత్తరభాగం పనులను 5 ప్యాకేజీలుగా చేపడుతున్నట్లు వెల్లడించింది. మొదటి ప్యాకేజీని సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు, రెండో ప్యాకేజీని రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు, మూడో ప్యాకేజీని ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు, నాలుగో ప్యాకేజీని ప్రజ్ఞాపూర్ నుంచి రాయగిరి వరకు, ఐదో ప్యాకేజీని రాయగిరి నుంచి తంగెడుపల్లి వరకు చేపడుతున్నట్లు వెల్లడించింది. ఈ పను లను సాధ్యమైనంత త్వరగా చేపట్టి అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పట నుంచో ఎదురుచూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ఆర్ అంశంపై ముఖ్యమంత్రి, సహా మంత్రులు పలుమార్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఆర్ఆర్ఆర్ నిర్మా ణం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తులకు స్పందించిన కేంద్రం శనివారం టెండర్లను పిలుస్తూ నిర్ణయం తీసుకుంది.




**ప్యాకేజీల వివరాలు**

**ప్యాకేజీ-1: సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.5 కి.మీ**
**ప్యాకేజీ-2: రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు 26 కి.మీ**
**ప్యాకేజీ-3: ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కి.మీ**
**ప్యాకేజీ-4: ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి జిల్లా రాయగిరి వరకు 43 కి.మీ**
**ప్యాకేజీ-5: రాయగిరి నుంచి తంగెడుపల్లి వరకు 35 కి.మీ**
**మొత్తం పొడవు- 161.5 కి.మీ**



# ఆర్థిక సంస్కర్తకు అల్విదా!



- మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు
- ప్రభుత్వ లాంఛనాలతో నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు పూర్తి
- నివాళులు అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని తదితరులు
- పాడె మోసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- స్మారక స్థలం కేటాయించేందుకు కేంద్రం సమ్మతి

మౌన మునికి భరతావని వీడ్కోలు పలికింది. అధికారిక లాంఛనాలతో శనివారం ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఆయనకు కన్నీటి నివాళి అర్పించేందుకు మన దేశంలోని ప్రముఖులు మాత్రమే కాకుండా వివిధ దేశాల ప్రముఖులు కూడా తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు స్మారక స్థలం కేటాయించ నున్నట్లు తెలిపింది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో మన్మోహన్ అంతిమయాత్ర మొదలైంది. దారి పొడవునా 'మన్మోహన్ సింగ్ అమర్ రహే' అనే నినాదాలు దద్దరిల్లాయి. అంతి మయాత్రలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నిగమ్‌బోధ్ ఘాట్‌కు చేరుకున్న తర్వాత ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ కొద్ది సేపు మన్మోహన్ సింగ్ పాడె మోశారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్ పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పిం చారు. మన్మోహన్ సింగ్ చితికి ఆయన కూతురు నిప్పంటించారు.

## రేపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళి అర్పించనున్న అసెంబ్లీ

30న జరగాల్సిన క్యాబినెట్ భేటీ వాయిదా

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించిన నేపథ్యంలో 30న జరగాల్సిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయి దా పడింది. సంతాపదినాల్లో భాగంగా మాజీ ప్రధానికి నివాళులర్పించేందుకు సోమవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు శనివారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆహ్వానం పంపించారు. క్యాబినెట్ భేటీ వాయిదాపడిన నేపథ్యంలో, తిరిగి దానిని ఎప్పుడు నిర్వహించేది ప్రభుత్వం తెలుపలేదు. రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ విధివిధానాలు, భూమి లేని నిరుపేదలకు ఆర్థిక సాయం, కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర కీలక అంశాలపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

## ప్రణబ్‌కు కనీసం సంతాపసభ పెట్టలేదు

దివంగత ప్రధాని పీవీని కూడా ఘోరంగా అవమానించారు

షర్మిష్ఠ ముఖర్జీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** తన తండ్రి 2020లో చనిపోతే ఆయనకు సంతాపం తెలపడానికి కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మీటింగ్‌ను ఏర్పాటు చేయలేదని, పలకరిం చిన వారుకూడా కరువయ్యారని దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ఠ ముఖర్జీ - మిగతా 3వ పేజీలో

# నాన్నకు ప్రేమతో..

## హిమాన్షు పాటకు కెటీఆర్ ఫిదా



**హైదరాబాద్,డిసెంబర్28:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటి సారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.

# బొకేల బదలు..పుస్తకాలు ఇవ్వండి

## బుక్ఫెయిర్ సందర్శించిన గవర్నర్

**హైదరాబాద్,డిసెంబర్28:** శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

# సాగుభూమికే రైతు భరోసా

## ఏఈవోల సహాయంతో వివరాల సేకరణ సాంకేతికత వినియోగానికి సర్కారు సిద్ధం: మంత్రి



**హైదరాబాద్, డిసెంబర్ 28:** సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా అందించడం ప్రభుత్వ ఉద్దేశమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో రైతు భరోసా పథకంలో సాగు విస్తీర్ణాన్ని గుర్తిం చేందుకు పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. సాగు చేసిన భూముల వివరాలను ఏఈవోల ద్వారా ఎప్పటికప్పుడు రైతుల వారీగా నమో దు చేస్తామ న్నారు. అదేవిధంగా పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల్లో సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణాన్ని గుర్తిస్తామ న్నారు. సాగుకు అనువుగా లేని భూముల విస్తీర్ణం తోపాటు.. ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారో తెలుసుకోవడం వల్ల రైతుభరోసా పథకం అమలుకు, భవిష్యత్తులో పంటల భీమా అమలుకు ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా పంటల ఆరోగ్య స్థితి, ఎదుగుదల, చీడపీ డలను ఆరంభంలోనే గుర్తిం చడం, వరదలతో జరిగే పంటనష్టాన్ని అంచ నా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి ప్రభుత్వం సిద్ధం గా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా ఆయా కంపెనీల ప్రతినిధులు ఇదివరకు తాము చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, నమూనాగా వారు తయారుచేసిన రెండు మండలాల సాగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా, పంటల్లో చీడపీడలను ఆరంభంలో గుర్తించేందుకు 'ఏఐ'తో తయారు చేసిన మోడల్స్‌ను వివరించారు. అనంతరం పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని కంపెనీల ప్రతినిధులకు మంత్రి సూచించారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నింటిని పరిశీలించి మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపిస్తామ న్నారు. సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ భద్రత తొలగింపు

## తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్



**నాగార్జునసాగర్, డిసెంబర్28 :** నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని..13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.

# కేటీఆర్‌కు పిలుపు

(మొదటి పేజీ తరువాయి)
కీలక పరిణామాలు చోటుచేసుకునే పరిస్థితి కనిపిస్తోంది.

**అప్పుడు...**

ఈవీలకు హబ్‌గా మార్చాలనేది మా ప్రణాళిక. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు ఫార్ములా ఈ-రేసింగ్ నిర్వహించాం. నిర్వాహకులకు హెచ్ఎండీఏ రూ. 55 కోట్లు చెల్లించింది వాస్తవం. హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు తీసుకున్నట్లు నిర్వాహకులు చెప్తున్నారు. డబ్బు చెల్లించిన వాళ్లు, తీసుకున్న వాళ్లు ఒప్పుకున్నాక అవినీతి ఎక్కడ? సెన్స్ ఫీజు రూ. 74 లక్షలు వాపస్ పంపుతూ ఎఫ్ఎంఎస్ఏ వాళ్లు లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింతోంది. హైదరాబాద్‌లో ఈవెంట్లకు మరోసారి నిర్వాహకులు ముందుకురారు. ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు నిర్వాహకులు కూడా కేసు పెడతారు. నేను ఏ తప్పు చేయలేదు. భయపడేది లేదు. న్యాయపరంగా ఏం చేయాలో అది చేస్తాం. **- ఈ నెల 19న ప్రెస్ మీట్‌లో కేటీఆర్**

**ఇప్పుడు...**

ఒప్పందాల అమల్లో విధానపరమైన అంశాలను చూడాల్సిన బాధ్యత సంబంధి త శాఖ అధికారులదే. మంత్రిగా అది నా బాధ్యత కాదు. విదేశీ సంస్థకు డబ్బు చె ల్లింపులు, అనుమతులు అధికారులు చూ సుకోవాలి. హెచ్ఎండీఏ చట్టబద్ధమైన సం స్థ చెల్లింపులు సహా అన్ని అంశాలను అదే చూసుకోవాలి. ఈసీ అనుమతి తీసుకోలేదనే ఆరోపణతో సంబంధం లేదు. ఎన్నిక ల కోడ్ అమల్లోకి వచ్చాక మంత్రిగా పని చేయలేదు. అందువల్ల నేను బాధ్యుడిని కాదు. ప్రాథమికంగా నేరారోపణ నిర్ధారణ కాకపోవడంతో క్వాష్ పిటిషన్ వేశాం. రూ.10 కోట్లకు పైబడిన చెల్లింపులకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని హెచ్ఎండీఏ నిబంధనల్లో లేదు. వచ్చే మూడేళ్లకు రూ.600 కోట్లు అనే వాదన సరికాదు. సచివాలయం బిజినెస్ నిబంధనలు హెచ్ఎండీఏకు వర్తించవు. మిగిలిన 50 శాతం చెల్లించనందునే రూ.55 కోట్ల నష్టంతో పా టు ఇతర ఆదాయాన్ని కోల్పోవాల్సి వ చ్చింది. నీల్సన్ నివేదిక ప్రకారం సీజన్ 9 లో సర్కారుకు 83 మిలియన్ డాలర్ల ఆ దాయం సమకూరింది. రాజకీయ కక్షతోనే తనపై పెట్టిన కేసును కొట్టివేయాలి. **- హైకోర్టులో ఏసీబీ దాఖలు చేసిన కౌంటరుకు కేటీఆర్ రిప్లై కౌంటర్**

# రైతుభరోసాకు గరిష్ఠం.. ఏడున్నర ఎకరాలు!

(మొదటి పేజీ తరువాయి)
తెలిసింది. ఈ మేరకు రైతుభరోసా పథకాన్ని ఏడున్నర ఎకరాల్లోపు భూములు ఉన్న రైతులకు ఇవ్వాలని, ఐటీ చెల్లింపుదారులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను మినహాయించాలని ప్రతిపాదించించినట్టు తెలుస్తున్నది. కుటుంబంలో ఎంతమంది పేరుమీద భూమి ఉన్నా గరిష్ఠంగా ఏడున్నర ఎకరాలకు సాయం పరిమితం చేసి రైతు భరోసా సాయం అందజే సేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించినట్టు అధికార వర్గాల సమాచారం.

**శాటిలైట్‌తో సాగు భూముల గుర్తింపు**

సాగు భూములకు మాత్రమే రైతుభరోసా వర్తింప చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీడు భూములు, కొండ ప్రాంతాలు, ఫామ్‌హౌస్‌లను ఈ పథకం నుంచి తొలగించనుంది. సాగు భూములను కచ్చితంగా గుర్తించేందుకు శాటిలైట్ వ్యవస్థను వినియోగించనుంది. దీంతో సర్వే నంబర్ల ఆధారంగా భూమి హక్కుదారుల వివరాలను గుర్తిస్తోంది. ప్రస్తుత డాటా ప్రకారం రాష్ట్రంలో 73 శాతం మందికి 2.43 ఎకరాలు, 17 శాతం మందికి 2.48 నుంచి 4.94 ఎకరాలు, 9 శాతం రైతులకు 5 ఎకరాల నుంచి 10 ఎకరాల వరకు, 24.78 ఎకరాలు భూమి కలిగిన వారు ఒక శాతమే ఉన్నారు. లబ్ధిదారుల్లో 53 శాతం బీసీలు, 13 శాతం ఎస్సీ, 13 శాతం ఎస్టీలు ఉండగా, ఇతర వర్గాలు 21 శాతం ఉన్నట్టు వ్యవసాయ శాఖ గణాంకాలు వెల్లడించాయి.

**కొత్త నిబంధనలతో 40 శాతం మందికి కట్?**

గత ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల చొప్పున 1.32 కోట్ల ఎకరాల భూమికి 69.99 లక్షల మంది రైతుల ఖాతాలో రూ.7652 కోట్ల జమచేసింది. ఇందులో 40 శాతం మంది పంటలు సాగుచేయకున్నా దర్జాగా రైతుబంధు నిధులు పొందారు. కేసీఆర్ పాలనలో రైతుబంధు పేరుతో రూ.26 వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని అసెంబ్లీ సమావేశాల్లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వెంచర్లు, గ్రామాల్లో ఇళ్లకు అమ్మకాలు చేసిన భూములకు, దారులు, గుట్టలు ఉన్న వాటికి కూడా పెట్టుబడి సాయం అందినట్టు మంత్రివర్గ ఉపసంఘం గుర్తించింది. దీంతో ప్రజాధనం వృథా అవుతుందని.. నిజమైన రైతులకే సాయం ఇవ్వాలని రైతులతోపాటు రైతు సంఘాల నాయకుల ప్రభుత్వాన్ని కోరారు. దీంతో వ్యవసాయం చేసే రైతులకే పెట్టుబడి సాయం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఓ వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. తాము రూపొందించిన విధానాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బట్టి ఎన్ని ఎకరాలకు ఇవ్వాలనే పరిమితి అంశంలో కొంత అటుఇటుగా మారవచ్చని కూడా చెప్పారు.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

## ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి

## యువతకు హరీష్ రావు పిలుపు

## మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్28:** యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం



అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పొనని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు


## ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

## చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

## అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్28:** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని



అన్నారు. ఈఃఏ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.

'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్దం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్దారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్దారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.

'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# భగాయత్‌లో భూ బకాసురుడిపై.. కన్నెర్ర చేసిన అధికారులు... నేలమట్టమైన కబ్జాల కోటలు?

కిరాయి పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తున్న లక్షల ఆదాయానికి చెక్... పరేషాన్ లో భూకబ్జాదారుడు...?

ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

భూబకాసూరుడిపై క్రిమినల్ కేసులకు అధికారుల ప్రయత్నం

భూ బకాసురునిపై క్రిమినల్ కేసులు కాకుండా మాజీ మంత్రితో పైరవీలు చేస్తున్నట్లు వినికిడి

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):-

**ఉప్పల్ భగాయత్ లో భూ బకాసురుడిపై అధికారులు కన్నెర చేశారు. కొన్ని సంవత్సరాలుగా భగాయత్‌లోని హెచ్ఎండిఏ కు సంబంధించిన ఖాళీ స్థలాలను ఆక్రమించి, మడిగలను నిర్మిస్తూ మార్బుల్ షాపులకు అద్దెలకు ఇచ్చుకొని లక్షలాది రూపాయలు దూర్చుకుంటున్న విషయం తెలిసిందే. భగాయత్ భూ బకాసురుడి భూకబ్జాలపై ఇటీవల ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి వరుసగా ఫిర్యాదులు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం భూ బకాసురుడికి సంబంధించిన భూకబ్జాలపై అధికారులు చర్యలకు పూనుకున్నారు. కబ్జాలను ఒక్కొక్క దాన్ని గుర్తిస్తూ వాటిల్లో ఉన్న నిర్మాణాలను తొలగించే పనులను చేపట్టారు.**



బకాసురుడి భూకబ్జాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రతి నెల వసూళ్లు చేస్తున్న లక్షల రూపాయల ఆదాయానికి అధికారులు గండి కొట్టారు.ఇదే కాకుండా హెచ్ఎండిఏలో ఖాళీ స్థలాల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు ఆరా తీస్తూ భూకబ్జాదారుడిపై సీరియస్ గా ఉన్నారు. భగాయత్ లో మరో భూ భూబకాసురుడు రాకుండా ఉండేందుకు క్రిమినల్ కేసులను పెట్టేందుకు ఇప్పటికే అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఉప్పల్ భగాయత్తులో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి లక్షలాది రూపాయలు వసూలు చేసిన భూకబ్జాదారులపై చట్టరీత్యా చర్య తీసుకుని క్రిమినల్ కేసులు పెట్టాలని ఉప్పల్ ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా భూకబ్జాదారుడు ఉప్పల్ భగా యత్తులో తన సొంతంగా సొసైటీని ఏర్పాటు చేసుకుని, దానికి తానే బాధ్యుడినని చెప్పుకుంటూ అన్ని తానేనంటూ ఉప్పల్ భగాయత్తులో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని ఈ అక్రమ నిర్మాణాలకు పూనుకొని లక్షల రూపాయలు మింగుతున్న ఈ ఘనుడు.ఉప్పల్ బాగయత్తులో ఒకటి కమర్షియల్ సొసైటీ,మరొకటి భగాయత్తు యజమానుల సొసైటీ అని రెండు సొసైటీలు ఏర్పాటు చేసుకుని రెండింటికి తానే బాధ్యుడనని,రెండు వైపులా డబ్బులు వసూలు చేస్తూ ఏమి తెలియనట్లుగా నటిస్తున్నాడని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కానీ ఉప్పల్ హెచ్ఎండిఏ, రెవిన్యూ,జిహెచ్ఎంసి, ఆయా శాఖల విజిలెన్స్ అధికారులు చొరవ తీసుకుని వారిపై చట్టారిత్యా చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసులు పెట్టాలని ఉప్పల్ భగా యత్ కాలనీ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**కొసమెరుపు:-** ఈ భూకబ్జాదారుడు "వాయిస్ టుడే ప్రతినిధితో " మాట్లాడుతూ తాను నాలాపై నిర్మించిన అక్రమ నిర్మాణం సక్రమమేనని, తన పట్టా భూమని, జర్నలిస్టులకు ఏమి పని ఉండదని, అవతలి వ్యక్తులు డబ్బులు ఇస్తే తమ ఇష్టం వచ్చినట్లు రాస్తారని, శుక్రవారం రోజు రిపోర్టర్‌తో అనడం ఆయన దుర్బుద్ధికి నిదర్శనమని, ఆయన అనుచరులు ఒకరిద్దరు మాట్లాడుతూ ఆ వ్యక్తి ఎంతో మంచివారని, చాలా చక్కని వారని,ఆయన ఒక మచ్చలేని నాయకుడని సంభోదించడం, మరి ఈ అక్రమ కట్టడాలు ఏమిటని 'ఆ జర్నలిస్టు ప్రశ్నిస్తే "వారు లోకల్ వాళ్ళని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని చెప్పవచ్చును. ఈ నాయకుడికి ఉన్న భూమి ఎంత...? హెచ్ఎండిఏ అధికారులు ఎంత భూమి తీసుకున్నారు..? ఈనాయకునికి ఎన్ని ప్లాట్లు కెటాయించారన్నది చర్చనీయాంశంగా మారింది..? మరో ప్లాట్ ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నిస్తున్నట్లు వినికిడి. అతి త్వరలో ఈ భూ బకాసురుని మరో భూకుంభకోణం అతి త్వరలో బయటపెట్టేందుకు "వాయిస్ టుడే దినపత్రిక ప్రతినిధి" రంగం సిద్ధం చేస్తున్నది.

## పీ.జె.అర్ వర్ధంతి వేడుకల్లో జంపన ప్రతాప్

వాయిస్ టుడే,డిసెంబర్ 28 (కంటోన్మెంట్ ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు .మాజీ మంత్రి పి. జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతి న్యూ బోయిన్పల్లి ప్లే గ్రౌండ్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై పీజెఅర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కార్మికనాయకుడుగా కార్మికుల సంక్షేమానికి . సిఎల్పీ నేతగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం. నగరానికి గోదావరి జలాల తరలింపుకు గళమెత్తిన మొదటి నాయకుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్. సాయిబాబా యాదవ్. హరికృష్ణ. కట్టెలమంది కుమార్. కుమార్. వరప్రసాద్. రాజు. ముకేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి దివంగత ప్రజా నేతకు ఘన నివాళులు

### సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్ పల్లిబీ డిసెంబర్ 28(వాయిస్ టుడే): సీఎల్ పీ నేత మాజీ మంత్రి దివంగత పబ్బతిరెడ్డి జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి కె పి హెచ్ బి,భాగ్యనగర్ కాలనీ మరియు కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లలోని విగ్రహానికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, విఠల్, నరేష్, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, ఎల్లారెడ్డి, లక్ష్మి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సేవ చేద్దాం - సమానత్వం చాటుకుందాం!

### కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం బబ్బుగూడలో మాదినేని కళ్యాణి - క్రాంతి కుమార్ లు నూతనంగా ఏర్పాటు చేసిన దివ్యాంగుల పాఠశాలను వారి ఆహ్వానం మేరకు వెళ్లి కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ప్రారంభించారు. ఎంతో గొప్ప ఆలోచన కలిగి, దివ్యాంగుల కోసం పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల పాఠశాల యాజమాన్యం కళ్యాణి -క్రాంతి కుమార్ లకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బబ్బుగూడ కాలనీ అధ్యక్షులు వెంకటేష్, బీజేపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య, రమేష్ నాయర్, శ్రీధర్, ఎర్ర స్వామి, శోభ రాజన్, శ్రీనివాస్, హేమలత్, లింగ, వెంకట్, మరియు కాలనీ పెద్దలు, బస్తివాసులు పాల్గొన్నారు.



## జననేత మాజీ మంత్రి జనార్ధన్ రెడ్డి సేవలు మరవలేనివి

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) మాజీ సీఎల్పీ నేత పి.జనార్ధన్ రెడ్డి (పిజెఆర్) 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన... కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గలోని మూసపేట్ గుడ్స్ షెడ్ రోడ్ లోని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత పి.జనార్ధన్ రెడ్డి (పిజెఆర్) 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ నుండి ఐదుసార్లు పి.జనార్ధన్ రెడ్డి (పిజెఆర్) ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు అభివృద్ధి పనులు మరవలేనివని ఆయన గుర్తు చేశారు, పిజెఆర్ ఆశయాలు యువతకు ఆదర్శమని ఆయన అన్నారు, కార్మిక నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని చెప్పారు, ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్య , సంజీవరావు, సునీల్ యాదవ్, కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్, రేష్మ, జెర్రిపాటి రాజు, సోను, అలీ భాయ్, ముస్తఫా, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, జావేద్ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పేదల పక్షపాతి స్వర్గీయ జనార్ధన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) కి.శే. మాజీ సీఎల్పీ జన హృదయ పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఐడీఎల్ రంగదాముని చెరువు డబల్ రోడ్డు లో ఒరియానా సైబర్‌సిటీ ఎదురగా బటర్ ఫ్లై జంక్షన్ నందు పీజేఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పాల్గొని నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతు కీ:శే: పి. జనార్దన్ రెడ్డి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ లో కీలక వ్యక్తిగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభ సభ్యుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, సీఎల్పీ నాయకులుగా, ట్రేడ్ యూనియన్ లీడర్ గా అనేక పదవులు ప్రాతినిధ్యం వహించి ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉండేవారని, ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనిదని, డిసెంబర్ 28, 2007 న పీజేఆర్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి మరియు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని బండి రమేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, సప్పిడి భాస్కర్, ఎండీ మోసిన్, ఎండీ నయీమ్, డి.. అనిల్ చారీ,ముస్తఫా, నవాజ్, అమర్, ఇర్ఫాన్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జాస్మిన్ భాసిన్"తో సరికొత్త క్లాసిక్ క్యాంపెయిన్‌ను పునఃసృష్టించిన 'డాబర్ ఓడోనిల్'



ఈ ప్రచారంలో నటించి అలరించిన ప్రముఖ సునీతార జాస్మిన్ భాసిన్.. సోషియోక్లాట్ ద్వారా రూపొందించబడిన ఈ సరికొత్త ప్రచారం నూతన సంవత్సరంలో వినూత్న ప్రచారాన్ని అందించేటప్పుడు గత ప్రచారానికి సంబంధించిన సరదా జ్ఞాపకాలను తిరిగి తెస్తుంది! జాతీయ, 26 డిసెంబర్ 2024: డాబర్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలోని భారతదేశం యొక్క నెం.1 ఎయిర్ ఫ్రెషనింగ్ బ్రాండ్ ఒడోనిల్... కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించింది. ప్రముఖ సినీ తార, టాప్ మోడల్ జాస్మిన్ భాసిన్ భాగమైనా ఈ ప్రచారం.. దాని ప్రసిద్ధ ఉత్పత్తి 10 సంవత్సరాల TVCని పునఃసృష్టించి, కొత్త సంవత్సరంలో పాత ప్రచారానికి సంబంధించిన మధురమైన జ్ఞాపకాలను తిరిగి తీసుకువస్తుంది.దాదాపు 10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన మొదటి ప్రకటన, దాని హాస్యభరితమైన, చమత్కారమైన స్వరం కారణంగా దేశవ్యాప్తంగా విస్తృత ప్రజాదరణ పొందింది. ఇది ఒకరి బాత్రూంలో ఓడోనిల్ లేకపోవడం వల్ల కలిగే సామాజిక ఇబ్బందిని తెలియజేసింది.



## రామంతాపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీల నియామక కసరత్తుల ఏర్పాటు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీలను జిల్లాఎన్నికల సహా ఇంఛార్జి రావుల బాలకృష్ణ గౌడ్కి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్రావు, డివిజన్ ఇంచార్జ్ ముత్తినేని జగదీష్, అందజేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు జి కిషన్ రెడ్డి పిలుపుమేరకు,రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,ఆదేశానుసారం ఉప్పల్ నియోజకవర్గం,లో రామంతాపూర్ డివిజన్ నూతన బూత్ అధ్యక్షుల కమిటీ పత్రాలను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ జిల్లా ఎన్నికల సహ ఇంచార్జ్ రావుల బాలకృష్ణ గౌడ్ కి, రామంతాపూర్ బూత్ కమిటీల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల బకాయి ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### - ఏబీవీపీ ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు 8,700 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయింపులు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాంఘిక వసతి గృహాల పరిస్థితి శిథిలావస్థకు చేరుకొని విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే తిరిగి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.




## గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డి

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఆపదలో ఉన్న పేదవారికి అభయ హస్తాన్ని అందిస్తూ పేదల గుండెల్లో గుడి కట్టుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ ను శనివారం తమిళనాడులోని వసూర్‌లో అందజేశారు. గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న కె.రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న వారికి చేయూతనందిస్తూ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ తో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలో తనకు ప్రోత్సహించిన ఫౌండేషన్ సభ్యులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు రాజ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కడుతున్న టాక్స్‌లతోనే అభివృద్ధికి నిధులు మంజూరు

## జి ఎచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



ఎల్ బి నగర్ డిసెంబర్ 28 (వాయిస్ టుడే ): మన్సూరాబాద్ డివిజన్ లోని ఆగమయ్య నగర్ కాలనీలో ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న సి.సి రోడ్డు సమస్య పరిష్కారమైందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తారని జి ఎచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి మధ్యాహ్నం పర్యటించారు, అదేవిధంగా డివిజన్లోని వివిధ కాలనీలకు రూ. కోటి 52 లక్షల రూపాయలతో

**నిధులు మంజూరైన వివిధ కాలనీలు**

5 ఓపెన్ జిమ్ను
మల్లికార్జున్ నగర్ - సి.సి రోడ్డు
సాయినాథ్ కాలనీ - సి.సి రోడ్డు
సుబ్బయ్య హైటెక్ - సి.సి రోడ్డు
దుర్గానగర్ ప్రగతి నగర్ - సి.సి రోడ్డు
సరస్వతి నగర్ కాలనీ - సి.సి రోడ్డు (వీరన్న గుట్ట) శ్రీ శిరిడి సాయి నగర్ కాలనీ - సి.సి రోడ్డు
విజయనగర్ కాలనీ - సి.సి రోడ్డు
శివం హిల్స్ - సి.సి రోడ్డు భువనగిరి కాలనీ - సి.సి రోడ్డు రాజరాజేశ్వరి కాలనీలకు - సి.సి రోడ్డు మంజూరైనవి

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్.బి నగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో టాక్సు వసూలు అవుతున్నాయని బంజర హిల్స్, జూబ్లీహిల్స్ కోకాపేట్ లో ఉన్న టాక్స్ ల ప్రకారంగా ఎల్.బి నగర్ నుండి కూడా అంతే వసూళ్లు చేస్తున్నారు. కానీ అభివృద్ధికి మాత్రం నిధులు మంజూరు కావట్లేదని ఎల్.బి నగర్ నిధులను ఓల్డ్ సిటీ వీధుల్లోకి మళ్లిస్తున్నారని ఇకనైనా మేము కడుతున్న టాక్స్లను 50% శాతం అయినా మాకు మంజూరు చేయాలని అన్నారు.

ముఖ్యంగా జిహెచ్ఎంసి మేయర్ , ఇంతకుముందున్న కమిషనర్ శ్రీమతి అమరపాల్ ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మా బిజెపి కార్పొరేటర్లు అందరం కలిసి గతంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని అడ్డుకోవడంతో జోనల్ కమిషనర్ విధులకు వెళ్ళనీయకుండా వారి కార్యాలయంలో నిరసన తెలియజేయడంతో గత ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ పనులు మంజూరు అయ్యాయని అన్నారు.

డివిజన్లో ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న కొత్త స్ట్రీట్ లైట్లు పోల్స్ కు ఫిట్టింగ్ కానీ లైట్లు కూడా వారం రోజులలో ఫిట్ చేయిస్తానని తెలియజేస్తూ, ప్రతి డివిజన్ కు 100 కొత్త స్ట్రీట్ లైట్లు శాంక్షన్ అయ్యాయని తెలియజేశారు. ఇంకా పెండింగ్లో ఉన్న సి.సి రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు, భూగర్భ డ్రైనేజీ లైన్లు మరయు ముఖ్యంగా జిహెచ్ఎంసి జలమండలికి సమన్వయం లేకపోవడంతో ఎన్నో పనులు పెండింగ్లో ఉన్నాయని తొందర్లోనే జలమండలి నూతన కమిషనర్ తో చర్చించి దశలవారీగా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్న సి.సి రోడ్డు జలమండలికి సమన్వయం లేకపోవడంతో ఎన్నో పనులు పెండింగ్లో ఉన్నాయని తొందర్లోనే జలమండలి కమిషనర్, నూతన కమిషనర్ తో చర్చించి దశలవారీగా మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.

ఎన్నో నెలలుగా పెండింగ్లో ఉన్న సి.సి రోడ్డు పనులను నిర్మిస్తున్నందుకు కాలనీ సంక్షేమ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు భాస్కర రావు, వీణ రెడ్డి, శ్రీరాములు, సంజీవరెడ్డి, యాదయ్య, సుశాంత్ రెడ్డి, వంశీ,గిరి ప్రసాద్ రెడ్డి, ఆనందం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి దివంగత పీజేఆర్ పిలిస్తే పలికే నాయకుడు పీజేఆర్

### పాపిరెడ్డి నగర్ కాంటేస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్ 28(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో పారిశ్రామిక వేత్త రతన్ టాటా జయంతి, మాజీ ప్రధానీ మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర మరియు పి జె ఆర్ వర్ధంతి సందర్భంగా ఈ ముగ్గురు మహనీయుల చిత్ర పటానికి పాపిరెడ్డి నగర్ కాంటేస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలోని తన ఆఫీస్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక వ్యాపారవేత్త రతన్ టాటా తనకు వచ్చిన ఆదాయంలో సగానికి పైగా చారిటబుల్ ట్రస్టుల ద్వారా వైద్య, విద్యకు సంబంధించి కొన్ని వేల మందికి సహాయాన్ని అందించటమే కాకుండా కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి ఉపాధి అవకాశాలను కల్పించారని, అదే విధంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్బీఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక మంత్రిగా మరియు ఒక ప్రధాన మంత్రిగా ఆయన సేవలను దేశానికి అంకితం చేశారని తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచారు. అదేవిధంగా పేదల పెన్నిధి స్వర్గీయ పీ. జనార్దన్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక మంత్రిగా పేదల పక్షపాతిగా నిలుస్తూ మరియు మెట్రో రైలు ప్రాజెక్టు కోసం పోరాడిన ఏకైక గొప్ప వ్యక్తి పీజేఆర్ అని శ్రీధర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ రెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి, గంగుల రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గడ్డం సునీల్, యాదగిరి వడ్డెర, మహేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి బాబా, స్వామి, కృష్ణ రెడ్డి, సంపత్ గౌడ్, రంగా రెడ్డి, రాజు, రమేష్ చారీ, నారాయణ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న దేవాదాయ ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు

భీమదేవరపల్లి, వాయిస్ టుడే డిసెంబర్ 28: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ లో శనివారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవి దర్శన అనంతరం దేవాలయం చుట్టూ జాతరలో ఆలయము శరవేగంగా పనులు చేయుచున్నారని ఈవోను అడిగి చుట్టూ తిరిగి మన రాష్ట్ర మంత్రివర్యులు రవాణా ట్రాన్స్పోర్ట్ బిసి సంక్షేమ శాఖ మంత్రి పెద్దలు పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి జ్ఞాపకార్థం ధ్యాన మండప నిర్మాణాన్ని చూసి చాలా చక్కగా ఉంది మండపమని కొనియాడారు. రీజినల్ జెంట్ కమిషన్ వెంట ఆలయ అర్చకులు సిబ్బంది, శ్రీ వీరభద్ర స్వామి కార్యనిర్వానాధికారి పి కిషన్ రావు దగ్గర నుండి దేవాలయ చుట్టూ అభివృద్ధి పనులు గుట్టకు మెట్ల పనులను మంత్రి చేపట్టడం జరిగి%శీ%దని రీజినల్ జెంట్ కమిషనర్ రామకృష్ణారావుకి ఈఓ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజార్లు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి, వాయిస్ టుడే డిసెంబర్ 28: హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి గ్రామంలో శనివారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ చెక్కులను చేరాల కుమార్ ( తండ్రి)స్వామి,పోలు స్వాతి ( భర్త) పోల్ గోపాల్ కు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డబ్బా శంకర్ మార్వాటి శ్రీనివాస్ రెడ్డి మాచర్ల సదానందం మాచర్ల కుమారస్వామి, పచ్చునూరి కర్ణాకర్,సాగంటి వెంకన్న, గబ్బెట మొగిలి, సుధీర్ పాల్గొనడం జరిగినది.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి,సత్యప్రసాద్

వాయిస్ టుడే/డిసెంబర్ 28: ధర్మపురి మండలలోని జైన మగ్గిడి గ్రామం జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని జైన మగ్గిడి గ్రామంలో పిఎసిఎస్ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది. ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని చెక్ చేశారు. తేమ వచ్చిన సన్నం రకం ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అలివేలి రాజు



సికింద్రాబాద్, డిసెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో నిర్వహించారు. ఈ మహా సభలో ముఖ్యంగా విద్యారంగ, నిరుద్యోగ, శాంతిభద్రత, మహిళ రక్షణ, సామాజిక సమస్యల పై అనేక తీర్మానాలు ప్రవేశ పెట్టారు .అనంతరం ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ఈ సంవత్సరానికి గాను నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన రాష్ట్ర కార్యవర్గంలో ఉస్మానియ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి నాయకుడు అలివేలి రాజు నీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నియమించారు. ఈ సందర్భంగా అలివేలి రాజు మాట్లాడుతూ తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై, విద్యారంగ సమస్యల పై అనేక ఉద్యమాలు చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వనికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.




## ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని...?

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూటి ప్రశ్న

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రశ్నించారు. నిర్మల్ RDO ఆఫీసు ఎదుట కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని శనివారం రోజు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్తున్న సీఎం నాడు టెంట్ కింద హామీ ఇచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి కనిపించలేదా....! అని ప్రశ్నించారు.న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చేవరకు సమ్మె విరమించవద్దని, అప్పటి వరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఉద్యోగులు ఎవరూ అధైర్య పడద్దని, తమ పార్టీ అండగా ఉంటుందని అన్నారు ఒకటి రెండు రోజుల్లో సీఎంతో , సంబంధిత మంత్రిలతో నేరుగా ఫోన్లో మాట్లాడుతానని తెలిపారు. సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఉద్యోగులు అధైర్య పడవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత ఉద్యోగ సంఘాల నాయకులు బిజెపి సంబంధిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో అందరికీ మేలు జరగాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

సికింద్రాబాద్ డిసెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): యావత్ సమాజంలో ఉండే అన్ని జాతులు కులాలకు మేలు జరగాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆకాంక్షించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం జిల్లెల్లగూడ చెరువు కట్ట వద్ద పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహారాధన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుందారం గణేష్ చారి, బీసీ కమిషన్ మెంబర్ చిత్తూరు ఉపేందర్ చారి, పసునూరి బిక్షపతి, అశోక్ చారి, మదన్మోహన్, రాఘవాచారి, రవీందర్ చారి మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుందారం గణేష్ చారి మాట్లాడుతూ భవిష్యత్తు వర్తమానం గురించి 300 సంవత్సరాల క్రితమే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వివరించారని తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణుల జాతిలో జన్మించడమే జాతికి గర్వకారణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేశారని రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా విగ్రహాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో కృష్ణమాచారి, దయానంద్ చారి, శ్రీనివాస్ చారి, రవీందర్ చారి, రత్నమాచారి, లక్ష్మణ్ చారి, మేడోజ్ శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పందేం ప్రణీత్



సికింద్రాబాద్, డిసెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి విద్యానగర్ కి చెందిన ప్రణీత్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుని గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప అవకాశం కల్పించినందుకు తనపై పెట్టుకున్న నమ్మకానికి రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని విద్య వ్యవస్థ ను నిర్లక్షం చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి దినస్థితిలో ఉందని అటు ఫుడ్ పాయిజాన్లతో విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిలెత్తినట్లు ఉందని స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు విద్యకు దూరమైనటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని దీనిపై ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలుపుతూ ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా బోయిన్‌పల్లి మార్కెట్‌లో కూరగాయల అమ్మకాలు





సికింద్రాబాద్/కంటోన్మెంట్, డిసెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయిన్ పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ లో నిబంధనలకు విరుద్ధంగా రిటైల్ వ్యాపారస్తులు అమ్మకాలు జరుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ ఎస్సీ సెల్ చైర్మన్ జి.ఎల్ రమేష్ బాబు ఆరోపించారు. హెూల్ సేల్ విక్రయాలు జరగాల్సిన బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ లో రిటైల్ అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్ మోండా మార్కెట్ వ్యాపారస్తులు నష్టపోతున్నట్లు ఇదే విషయమై ఎసిసి కార్యదర్శి కోట నీలిమ ఆదేశాల మేరకు మార్కెట్ సెక్రటరీ వెంకన్నకు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ చర్య పై సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.కొంతమంది వ్యక్తులు పారేసిన కూరగాయలతో వ్యాపారం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపినట్లు తెలిపారు. ఇదే విషయమై బోయిన్పల్లి మార్కెట్ కార్యదర్శి వెంకన్నను కలిసి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. మార్కెట్ పరిసర ప్రాంతాలలో కవర్లలో ఉంచుతూ విక్రయాలు జరపడం మూలంగా ప్రజల ప్రాణాలకు నష్టం కలుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐ.వై.సీ సనత్ నగర్ నియోజకవర్గం సెక్రటరీ పి. ఆశిష్, బన్సీలాల్ పేట్ డివిజన్ జనరల్ సెక్రెటరీ పీ. గజానంద్ పాల్గొన్నారు.



## 'శివలీల' దాతృత్వం మహోన్నతం

### ప్రముఖుల మన్ననలు పొందుతున్న ఆమె సేవా కార్యక్రమాలు

### న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన

### దుప్పట్ల పంపిణీ అభినందనీయం

### ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్

మిర్యాలగూడ డిసెంబర్ 28(వాయిస్ టుడే ప్రతినిధి ) నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల దాతృత్వం మహోన్నతమైనదని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు కుటుంబాలకు దుప్పట్లను

పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం ఆర్థిక సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి,ఆర్ఎంపీ, భిక్షాల మహేష్ - ఆర్ఎంపీ, సామాజిక కార్యకర్త సిహెచ్ లక్ష్మీబాయి, బాల మాధవి, నాగమణి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల.కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ పూలే వంటి పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాని, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళకు సకాలంలో రక్తం అందజేత

### బి పాజిటివ్ రక్తాన్ని అందజేసిన ఎర్రం ఈశ్వర్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 28: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ మహిళ మానస (26) కు కావలసిన బి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రంలో లభించకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త ఎర్రం ఈశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి 13 వ సారి కామారెడ్డి రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయకపోతే వారి ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయన్నారు,సకాలంలో రక్తం అందకపోవడంలో దేశవ్యాప్తంగా చాలామంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలిచిన ఈశ్వర్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న ల తరపున అభినందనలు తెలియజేశారు.




## ఐలు వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 28: 2025 సంవత్సరం న్యాయవాదుల క్యాలెండర్ ను ఏజెంట్ టు గవర్నమెంట్ అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం నాడు కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా న్యాయవాదుల సమక్షంలో ఆవిష్కరించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన ఆరు పేజీల వాల్ క్యాలెండర్ ను పాటిల్ ప్రశంసిస్తూ హై కోర్టు ప్రకటించిన పని దినాలు, సెలవులతో పాటు భారతీయ క్యాలెండర్ ను మిళితం చేసి ప్రచురించడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.ప్రసాద రావు, రమేష్ కుమార్ మక్కడ్, జిల్లా బాధ్యులు, జి.కె. అన్నపూర్ణ, పాయం రవివర్మ, అరికాల రవి కుమార్, బండారు అరుణ్ చంద్, దూదిపాల రవి కుమార్, నంబూరు రామ కృష్ణ, శ్రీరాముల రవి, సీనియర్, జ్యూనియర్, మహిళ న్యాయవాదులు ఆర్. వెంకట రత్నం, ఎం.వి. రమన్ రావు, వై. బాబు రావు, ఆర్. విజయ్ కుమార్, ఎస్. రమణా రెడ్డి, జె. పద్మనాభ రావు, నల్లమల ప్రతిభ, కె.శ్రీధర్, డి.రాజేందర్, పి. రాజశేఖర్, కె. నాగేశ్వర్ రావు, ఎం.ఎస్.ఆర్. రవి చంద్ర, ఏ.పార్వతి, జియా ఉల్ హసన్, పడిసిరి శ్రీనివాస్, శరత్, పి. బాల కృష్ణ, ఎం.రవితేజ, పి.విఠల్, ఎల్. రవి కుమార్, ఎస్.కె.అంకుష్ పాషా, ఎన్.ఉమ, కందర్ప వాణి రంగారావు, వై.మౌనిక పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా, నాణ్యతతో, పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 28: శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుధ్యం, త్రాగు నీరు, ఇంటి పన్ను వసూళ్లు, సి.సి. చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ వాయిదాల చెల్లింపులు, కంపోస్టు ఎరువుల తయారు, భవన నిర్మాణాల అనుమతులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, వనమహోత్సవం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, మహిళా శక్తి, అంశాలపై ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నదని, జనవరి 3 లోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సర్వే తీరును పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో 2,38,682 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 1,39,194 సర్వే జరిగిందని, 62 శాతం మేర సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. మురికి కాల్వల్లో చెత్తతో నీరు రోడ్లపైకి రాకుండా శుభ్ర పరచాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకై పిచికారి చేయాలనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, ఏమైనా లీకేజి ఉంటే ముందుగా శరచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిపన్ను వసూళ్లు చేయాలని వచ్చే జనవరి లోగా 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని తెలిపారు. సి.సి.చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు కిస్తీలు చెల్లించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయాలని, అట్టి ఎరువును అవసరం మేరకు వినియోగించుకొని , మిగతాది విక్రయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు, లే అవుట్ అనుమతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వాలని, 45 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వణమహోత్సవం కార్యక్రమం క్రింద బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసి, విత్తనాలు నాటాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించాలని, లేబర్ మొబైలైజేషన్ చేయాలని అన్నారు. వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి క్రింద ఋణాలు మంజూరు చేయడం, తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనం లను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు వాటరింగ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మిషన్ భగీరథ, గృహ నిర్మాణం, ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, గ్రామీణాభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

### జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జగిత్యాల్ డిసెంబర్ 28: వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని,జైలు శిక్ష,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళు,కూతుర్లు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు.

విచారణల్లో బుగ్గారం మండలం బుగ్గారం గ్రామానికి చెందిన కల్లెం చిన్నన్న,గొల్లపల్లి మండలం రాఘవ పట్టణం గ్రామానికి చెందిన బోయపోతు రాజయ్య,జగిత్యాల పట్టణంకు చెందిన ఇల్లెందుల భాగ్యమ్మ,జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన మారవేణి గంగవ్వల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను,కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవో కు వినిపించారు. కొడుకులు,కోడళ్ళకు,ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల,కూతుర్ల, వాంగ్మూలంలను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు. సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను,కూతుర్లను , హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణ లో ఆర్డీవో కార్యాలయ ఏవో.తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం,సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### కనీస వేతనం 26,000 నిర్ణయించాలి

### బొమ్మెన సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన 26,000 నిర్ణయించాలని గ్రామ పంచాయతీ యూనియన్స్ (జేఏసీ) రాష్ట్ర వ్యాప్తంగా 2రోజుల సమ్మెను పెంబి మండలం లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. %పీణా% కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరం వద్ద గ్రామ పంచాయతీ యూనియన్ (సిఐటియు) బొమ్మెనసురేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి. మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ త్రాగునీరు అందిస్తూ ఎన్నో సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వాలు మారిన బతుకుల్లో వెలుగులు మాత్రం ఉండటం లేదు.అని ఇకనైనా కచ్చితంగా కనీస వేతనం అమలుచేసి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ మండల అధ్యక్షుడు మల్లేష్, భూమయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో నేటి నుంచి నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ సందడి

### నలుమూలల నుంచి భద్రాద్రికి రానున్న క్రీడాకారులు

భద్రాచలం, డిసెంబర్ 28 ( వాయిస్ టు డే) భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వేదిక గా ఆదివారం నుండి నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ సందడి ప్రారంభం కానున్నది ! 1994 లో నెహ్రూ కప్ పేరు తో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్లు నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ తెలిపారు. నాటి నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏటా పట్టణ వాసుల, క్రీడా కారులు, అభిమానుల సహకారం తో టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 29 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర ప్రైజ్ మనీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభం అవుతుందని తెలిపారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్, ఐటిసి పి.ఎస్.పి.డి, బత్తినేని ప్రకాష్, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, పాకాల దుర్గాప్రసాద్ ల సౌజన్యంతో, పట్టణ ప్రముఖుల సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో విజేతలకు క్యాష్ ప్రైజ్ , ఇతర బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. విన్నర్స్ కు 50 వేల రూపాయలు, రన్నర్స్ కు 30 వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నారు.



1994 లో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంటును తోటమళ్ళ బాలయోగి (లెక్చరర్, గిరిజన గురుకులం) భద్రాచలం, వాతాడి దుర్గా అశోక్ (కేటీపిఎస్ ఉద్యోగి ) ప్రారంభించినట్లు చెప్పారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం పుణ్యక్షేత్రం లో భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా ఈ టోర్నమెంట్ ను ప్రారంభించారు. నాటి నుండి కొనసాగుతూ 29 వ. సంవత్సరం కూడా నెహ్రూ కప్ క్రికెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో టోర్నమెంట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. క్రికెట్ వీక్షకులు కు కనువిందు చేసేలా గ్రౌండ్ లో నలుదిక్కుల షామీయనాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా పిచ్ నిర్మాణం చేశారు. సైడ్ వాల్ స్క్రీన్ ల మధ్య ఈ టోర్నమెంట్ జరగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి మొత్తం 21 జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొననున్నాయి. స్థానికుల యొక్క సహాయ సహకారాలతో ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ ద్వారా ఎంతోమంది యువతి, యువకులు క్రికెట్ లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు.

నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు. నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుక కు భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు, తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు, ఐటీసీ అధికారులు, పట్టణ ప్రముఖులు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకకు పట్టణ ప్రజలు, క్రికెట్ అభిమానులు తదితరులు తరలి రావాలని నెహ్రూ కప్ టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్.కే అజీం, నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, ఉపాధ్యక్షులు గుమ్ములూరు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎం నాగార్జున, నిర్వాహక కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్ కోరారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం, 29 డిసెంబరు 2024

# కార్మికులను విస్మరించే ప్రభుత్వాలకు మనుగడ ఉండదు



## సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి

భద్రాచలం, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే): గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి అన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజు యధావిధిగా కొనసాగింది. భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికుల సమ్మె శిబిరం లో శనివారం సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ చేయలేనటువంటి పనులను గ్రామపంచాయతీ కార్మికులు మాత్రమే ఎంతో ఇష్టంగా పని చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారికి సరైన వేతనాలు ఇవ్వకుండా ఖాళీ కడుపుతో ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పుల పాలవుతూ, అనారోగ్యం తో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాలించిన ప్రభుత్వం కార్మికులను పట్టించుకోకపోవడం వలన ఆ ప్రభుత్వం మట్టి కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా పథకాన్ని 10 లక్షలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. పని భద్రత కల్పించాలని, అధికారుల వేధింపులను ఆపాలని, డిమాండ్ చేశారు. అర్హులైన వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. తదితర డిమాండ్లతో కార్మికులు చేస్తున్న ఈ సమ్మెను ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకుని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మె చేయటానికి కూడా సిద్ధమేనని హెచ్చరించారు. పంచాయతీ కార్మికుల న్యాయ మైన పోరాటానికి ప్రజలు కూడా సంఘీభావాన్ని తెలియ జేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చర్చలకు పిలిచి వారి సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నర్సారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు నకిరి కంటి నాగరాజు, ఎ. రత్నం, మనోజ్ రెడ్డి, వీరన్న, విజ య, భాను, అనసూయ, సుశీల, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు భువనగిరి పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఓ. పి రిజిస్టర్ ను పరిశీలించి , ఈరోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు.మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో వార్డును పరిశీలించి చికిత్స పొందుతున్న పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్యం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారం అందిస్తున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా మెరుగైన వైద్యం అందుతుందని, పేషెంట్లు ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని, ప్రజల వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, రాజారామ్, చిన్నా నాయక్, వైద్య అధికారులు అనిల్ కుమార్, కిరణ్, కరణ్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం బాధ్యతతో పనిచేసే వారిని గుర్తించండి

### పోలింగ్ బూత్ కమిటీ లను సత్వరం పూర్తి చేయండి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు




కరీంనగర్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ కోసం బాధ్యతతో పని చేసే వారిని గుర్తించాలని, నూతన పార్టీ కమిటీల్లో వారికి సముచిత ప్రాధాన్యం కల్పించాలనే ఆలోచన తో రాష్ట్ర పార్టీ ఉందని, నూతన బూత్ కమిటీల ఏర్పాటును సత్వరం పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘటన్ పర్వ్ 2024 ప్రోగ్రాంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు, ఎన్నికల అధికారుల, ఇన్చార్జిల తో ముఖ్య సమావేశం శనివారం రోజున పట్టణంలోని తారక్ హోటల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరగాలన్నారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా పార్టీ కోసం పనిచేసేవారి గుర్తించాలన్నారు. మండల, జిల్లా కమిటీల్లో నూతన కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని, అలాంటి వారికి సమచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో రాష్ట్ర పార్టీ ఉందన్నారు. ముఖ్యంగా పార్టీ నూతన కమిటీల్లో అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకోనున్నారని పేర్కొన్నారు. ఆ దిశగానే పోలింగ్ బూత్ , మండల కమిటీల ఏర్పాటు జరగాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాససత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి లతోపాటు ఎన్నికల పరిశీలకులు ఇన్చార్జులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితక్క నాయకత్వంలోనే బిసి కులాలకు న్యాయం

## గుంజపడుగు హరిప్రసాద్ బిసి కులాల సంఘాల నాయకుడు

కరీంనగర్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28(వాయిస్ టుడే)కరీంనగర్లో జరిగింది సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాదులో కవితక్క నివాసంలో నిన్న జరిగిన సమావేశానికి వచ్చిన బీసీ కులాల సంఘాల మద్దతు కవితక్కకు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకుల కాళ్ళ కింద భూమి కదులుతుంది. అందుకే వారు అనాలోచితంగా కవితక్క మీద విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కవితక్క పైన చేసిన వ్యాఖ్యలను యావత్తూ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు నూట ముప్పై బిసి కులాలు ఉంటే నిన్నటి రోజున కవితక్క నివాసంలో జరిగిన సమావేశంలో డెబ్బై శాతం బిసి కులాలు హాజరై కవితక్క నాయకత్వంలో బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది. బిసి ల నుండి కవితక్క కు వచ్చిన స్పందన చూసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతున్నారు. కవితమ్మ బీసీ కాదని కవితమ్మకు బీసీలకు ఏం సంబంధం



అని ఇలా మాట్లాడుతున్నారు. అలా అయితే బీసీల గురించి మాట్లాడే రాహుల్ గాంధీది బీసీ వర్గమా. తెల్లారి నోరు తెరిస్తే బీసీల గురించి అబద్ధపు హామీలు ఇస్తూ బీసీలకు రిజర్వేషన్ గురించి చెప్పి కులగనున చేస్తాం అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కూడ బీసీ వర్గం కాదు వీళ్ళది ఏ వర్గమో ఆది శ్రీనివాస్ చెప్పాలి. బీసీ అయితేనే బీసీల గురించి మాట్లాడాలా. అలా ఎక్కడైనా ఉందా అది కాంగ్రెస్ రాజ్యాంగమా అని బీసీ కులాలు ప్రశ్నిస్తున్నాయి. ఎమ్మెల్సీ కవితక్క బీసీ సంక్షేమం కోసం, బీసీల ఐక్యత కోసం, బీసీల బాతుకులను బాగు చేయడం కోసమే కవితక్క ముందుకు వచ్చింది. ఈరాష్ట్రాన్ని ఎక్కువ కాలం పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలకు పైగా అయినా కూడ బిసిలను వారి పార్టీ గాలికి వదిలి బీసీలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసిందే తప్ప బీసీల బతుకులు బాగు చేయాలని వారేన్నడు ప్రయత్నం చెయ్యలేదు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాల సంక్షేమం జరిగిందంటే అది కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే జరిగింది అది చేనేత రంగం దూసుకున్న, ముదిరాజులకు చాప పిల్లల పెంపకమైన, గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ అయినా, రజక నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అయిన ఇలా అనేక కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలోనే జరిగినాయి మరి ఆరోజు కూడ కవితక్క బీసీల పక్షాన పోరాడుతుంది. కవితక్క చిత్తశుద్ధిని చెంకించాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు ముందు మీ నాయకత్వాన్ని బీసీలను ఎందుకు మోసం చేస్తున్నారో ముందు మీ పార్టీని ప్రశ్నించండి తెలంగాణలో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచింది ఇప్పటికీ నలభై రెండు శాతం రిజర్వేషన్ ఊసే లేదు సంవత్సర కాలంగా బీసీలను అన్యాయానికి మోసానికి గురిచేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇది మీ పార్టీని ప్రశ్నించాల్సింది పోయి బీసీలను పక్షాన నిలిచే కవితక్క గురించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే బీసీ లందరూ కూడ తగిన బుద్ధి చెబుతారని బిసి కుల సంఘాల నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా ఆటో యూనియన్ సభ్యులు

రామకృష్ణపూర్ డిసెంబర్ 28 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పట్టణంలోని 18వ వార్డ్ అశోక్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ రాజాబాబు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి ఆటో డ్రైవర్ మృతి చెందడంతో స్పందించిన ఆటో యూనియన్ సభ్యులు మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఆటో యూనియన్ అధ్యక్షుడు సంపత్, గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య చేతుల మీదుగా శనివారం మృతుని కుటుంబానికి 10.000 రూపాయల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు పాక అంజయ్య,జనరల్ సెక్రటరీ జాడి రవి, ముదుగంటి రాజిరెడ్డి, కోశాధికారి కొనుసోత్ సీతారాం, చెన్నైల సారయ్య ,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి శుభాకాంక్షలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ మరియు యాదగిరిగుట్ట యువజన కాంగ్రెస్ వైస్ ఉపాధ్యక్షులు కట్కూరు ఉత్తేజ్ గౌడ్ పాల్గొనడం జరిగింది.



## అయ్యప్ప ఆలయంలో లక్ష మంత్రార్చన

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రోజున ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి సహస్ర నామాల లోని ఒక మంత్రమైన ఓం వేట శాస్రే నమః అనే పదంతో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములతో లక్ష సార్లు ఈ మంత్రాన్ని 1.30 గంటల పాటు ఏక ధాటిగా విరామం లేకుండా నామ స్మరణ శ్లోకాలు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో పండితులు కుటుంబరావు, అనిల్, కోటేశ్వర రావు, అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సత్యం, రఘు, అనుదీప్, సాయి, రాజు, రాజేష్ స్థానిక భక్తులు పాల్గొన్నారు. అనంతం తీర్థ ప్రసాదాలు అందజేశారు...




## కార్పొరేటర్ రాపర్తి విజయ కుటుంబానికి ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావు,కార్పొరేటర్‌లు పరామర్శ

కరీంనగర్, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే): కరీంనగర్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మేయర్ సునీల్ రావు,కరీంనగర్ కార్పొరేటర్లు కరీంనగర్ లోని 58వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి విజయ,బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ లను పరామర్శించారు. కార్పొరేటర్ రాపర్తి విజయ భర్త వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. పెద్దకర్మ సందర్భంగా రాపర్తి విజయ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు బొనాల శ్రీకాంత్, డిందిగాల మహేష్,మాజీ ప్రజా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శరణు ఘోషతో ప్రతిధ్వనించిన అయ్యప్ప పడి పూజ కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 28: వరంగల్ తూర్పు లోని నాయుడు పెట్రోల్ బంక్ సమీపంలో గల దివ్య చికెన్ సెంటర్ యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డి గృహంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వందలాదిమంది అయ్యప్ప స్వాములు ఈ మహా పడిపూజకు హాజరై అయ్యప్ప స్వామి నామ స్మరణతో తమ భక్తి భావాన్ని చాటారు.గురు స్వామి కొల్లూరి యోగానంద్ భక్త బృందం ఆలపించిన అయ్యప్ప పాటలు భజనలు అందరిలో భక్తి భావాన్ని నింపాయి.ఈ సందర్భంగా 18 మెట్లున్న అయ్యప్ప స్వామి పడి వెలిగించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



# ఫిబ్రవరిలో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...?

## సంక్రాంతి తరువాత షెడ్యూల్

భద్రాచలం, డిసెంబర్ 28 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం లో గ్రామ పంచాయతీ ఎన్నికలు కు రంగం సిద్ధమవుతున్నది. 2025 ఫిబ్రవరి లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకు గాను ఎన్నికల షెడ్యూల్ ను సంక్రాంతి తరువాత ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం మూడు విడతల్లో ఈ ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా పంచాయతీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే జరగనున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 12,815 గ్రామ పంచాయతీలు, 1.14లక్షల వార్డు సభ్యుల స్థానాలకు వచ్చే ఏడాది ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను వరుసగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతను సొమ్ము చేసుకుని పంచాయతీ ఎన్నికలలో జయకేతనం ఎగురవేయాలన్న కృత నిశ్చయంతో కాంగ్రెస్ సర్కార్ ఉంది. ఇప్పటికే పంచాయతీరాజ్ చట్ట సవరణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేసిన ప్రభుత్వం ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు భారీ ప్రణాళిక రూపిందించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కులగణనకు సంబంధించి పూర్తి నివేదిక అందింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అదే విధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు సమాయత్తమౌతోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు ల పదవీ కాలం ముగియగా, జూలై 3వ తేదీన ఎం పిటిసి, జడ్పిటిసి సభ్యుల పదవీ కాలం ముగిసింది. దీంతో అప్పటి నుంచీ స్థానిక ప్రజాప్రతి నిధుల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేప డుతోంది. జనవరి 14వ తేదీన ఎన్నికల షెడ్యూల ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు ఎంపిటిసి స్థానాలు ఉండేలా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.









## డంపింగ్ యార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: నిర్మల్ జిల్లాలోని శనివారం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సమీప డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి, పొడి చెత్తలను వేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని సూచించారు. సెగ్రిగేషన్ ప్రదేశంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, పేపర్, తుక్కు, గాజు సీసా, అట్ట పెట్టెలను వేరువేరుగా విభజించి పునరువినియోగానికి వీలున్న చెత్తను వేరు చేసి ఉంచాలన్నారు. డంపింగ్ యార్డ్ ఆవరణలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారీగా డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, నిర్వహణ, సెగ్రిగేషన్, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలీడ్ అహ్మద్, నిర్మల్ గ్రామీణ తహసిల్దార్ సంతోష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## యాంటీ డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పైన పోలీసుల అవగహన సదస్సు

జగిత్యాల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు టౌన్ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందంచే ఆంటీ డ్రగ్స్,సైబర్ నేరాలు,షీ టీం పైన, రోడ్డు ప్రమాదాల పైన,పోలీస్ యొక్క అనేక చట్టాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం అట పాట డప్పు చప్పులతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్సై గీత మాట్లాడుతూ............... విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి స్ఫూర్తిగా నిలవాలని, సెల్ఫోన్ వినియోగం దూరంగా ఉండాలని,సోషల్ మీడియాలో జరుగుతున్న,మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.గొప్ప చదువులు చదువుకొని ఉద్యోగాలు చేపట్టాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అదే విధంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్చార్జి సౌజన్య మాట్లడుతూ........ విద్యార్థులు హ్యూమన్ ట్రాఫికింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు,మౌనిక రావు,అజిత,రజిత ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...



## నిరుపేద కోలాం గిరిజనులకు బాసటగా నిలిచిన ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: కుటుంబ సభ్యులతో కలసి కొలాం ఆదివాసీలకు దుప్పట్లు,నూతన వస్త్రాలు పంపిణీ చేసిన – నియోజకవర్గ ఎమ్మెల్యే. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సమతలగుండం గ్రామంలోని నిరుపేద కొలాం ఆదివాసీలకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వారి సతీమణి దృపద దంపతులు మానవత్వ దృక్పథంతో నిరుపేదలకు చలి తీవ్రత నుండి రక్షించుకునేందుకు దుప్పట్లతో పాటు నూతన వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా పెరగడంతో కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పలువురు నిరుపేదలు నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద ఆదివాసీ కోలాం గిరిజనులకు చలి నుండి రక్షించుకునేందుకు దుప్పట్ల తో పాటు వారికి నూతన వస్త్రాలు అందించడం జరిగిందనీ, సమతల గుండం గ్రామంలోని మొత్తం 25 కుటుంబాలకు గాను చలి దుప్పట్లతో పాటు నూతన వస్త్రాలను అందజేశామన్నారు. నిరుపేదల కోసం తన సహాయ శక్తుల కృషి చేస్తామనీ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమతల గుండం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలి

### జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 28 వాయిస్ టుడే : పేద విద్యార్థుల ఉన్నతికి అందరూ కృషి చేయాలని జిల్లా విద్య అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం లైన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్,సేవ్ గర్ల్ చైల్డ్ 320ఎఫ్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.నాగవాణి పుట్టినరోజు సందర్భంగా నాగవాణి స్వగ్రామం మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని,జాగ్రత్తగా చదువుకొని భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.నాగవాణి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకున్న వాళ్లు కూడా బాగా వృద్ధి చెందారని తెలిపారు. అమ్మాయిలు దీనిలో తక్కువ కాదని,ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చయ్య, హెచ్ఎం ప్రభాకర్,ఏసిజిఈ శ్రీరాములుగారు,డిస్ట్రిక్ట్ జిఎస్టి కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, గ్రామ మాజి సర్పంచ్ పినాకపాణి, తరుణి సభ్యులు శ్రీదేవి,రమణయ్య,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదర్ రెడ్డి, సంజయ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.



## ఒలంపియాడ్‌లో సత్తా చాటిన శ్రీ నలంద విద్యార్థులు

తొర్రూరు, డిసెంబర్ 28 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలోని బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ యాకన్న మాట్లాడుతూ ఐ ఎన్ టి ఎస్ ఓ లో మూడు నుండి పదవ తరగతి విద్యార్థులు గణితంలో 65 మంది సైన్స్ లో 24 మంది జీకేలో 48 మంది ఆంగ్లంలో 35 మంది మరియు రీజనింగ్ లో 20 మంది మొత్తంగా 192 మంది ఫిబ్రవరి రెండు 2025 జరగబోయే రెండవ లెవెల్ కి ఎంపికైనరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ D.యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ శ్వేతా రెడ్డి, ఒలంపియాడ్ ఇన్చార్జిలు శ్రీ పాల్ మరియు సంహితరాణి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై గ్రీవెన్స్‌లో డిప్యూటీకలెక్టర్‌కు వినతి పత్రం



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 28 : నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో శనివారం నాడు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జిల్లాలోని ఈ వికలాంగుల సమస్యల గురించి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కు జి సంధ్య రాణి కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రంలో వరంగల్ జిల్లాలో ఇప్పుడు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి ఇచ్చే 5 లక్షల స్కీములలో మొదటి ప్రాధాన్యత దివ్యాంగులకు కల్పించాలని,అదేవిధంగా ప్రతి డివిజన్ లో దివ్యాంగులకు రావాల్సిన 5% రిజర్వేషన్ ప్రకారం త మాకు కేటాయించాలని కోరుతూ అదేవిధంగా, వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యం జి యం హాస్పటల్ లోని అనౌన్స్ మెంట్ రూములో ఉన్న సిబ్బంది 200 రూపాయలు తీసుకొని ట్రైన్ రాయితీ సర్టిఫికెట్ లు ఇవ్వడం జరుగుతూ ఉండేదాని అయితే గత కొన్ని నెలల నుండి ఇలా తీసుకున్న రైల్వే రాయితీ పాసులు రైల్వేస్టేషన్ టికెట్ కౌంటర్లలో చెల్లడం లేదని,రైల్వే అధికారులను ఎందుకు చెల్లవు అని ప్రశ్నించగా డాక్టర్ జయప్రకాష్ ఇచ్చిన సర్టిఫికెట్లు చెల్లవు అని చెబుతున్నారనీ అన్నారు. ఇలా 200 తీసుకుని చల్లని సర్టిఫికెట్లు ఇచ్చిన వారి పై వెంటనే చర్య తీసుకొని, తమకు వెంటనే అర్హత కలిగిన మరొక డాక్టర్ తో ట్రైన్ రాయితీ పాసులు ఇప్పించాలని, అదేవిధంగా ఇకనుండి కొత్తగా తీసుకునే వారు ఎక్కడ తీసుకోవాలో ఇలా తీసుకోవాలో తెలియక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్ సూపర్డెంట్ చొరవ తీసుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కరించగలరని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండి చక్రపాణి.గై సతీష్ బత్తిని రాజు. చెన్నూరి మహేష్ కలకోట్ల వంశీ,అంకం సంపత్ కుమార్,మండల అశోక్, నీలం రాజు, బండారి మహేందర్,మొదలగు వారు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు నగర అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాస్, యశ్వంత్



ఖమ్మం ,డిసెంబర్ 28 ( వాయిస్ టుడే ) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఖమ్మం నగర కమిటీ. నూతన అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యశ్వంత్ ఉపాధ్యక్షులు నసీర్, ప్రసాద్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్,వెంకటేష్ కోశాధికారి ప్రణయ్ తో పాటు మరో 9 మంది సభ్యులతో కూడిన కమిటీని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ ,యశ్వంత్ లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత విస్తరణ కోసం కృషి చేస్తామని జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల వసతి గృహాలో విద్యార్థులకు మెరుగైన విద్యా ఆహారం అందె విదంగా విద్యార్థులతో కలిసి పోరాటలు చేస్తాం అన్నారు. అనేక సౌకర్యాలు ఉన్న ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న కూడా? యూనివర్సిటీ రాకపోవడం చాలా దారుణమని, ఖమ్మం జిల్లా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూనివర్సిటీ సాధన కోసం సకల జనుల్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామన్నారు అలాగె ప్రైవేట్ విద్యాలలో ఫీజుల దోపిడీకి వెతిరేకంగా పోరాటలు నిర్వహిస్తాం అన్నారు.

# గరిడేపల్లి సత్యనారాయణకు డాక్టరేట్



ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే) 2011 మార్చిలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది.. పదుల సంఖ్యలో రక్త దాన శిబిరాలు.. ఉభయ తెలుగు రాష్ట్ర లలో అవగాహన కార్ర్యమాలు పెద్దఎత్తున ఆ సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ ఆద్వర్యం లో చేయటం జరిగింది.. ప్రతి వర్ష కాలం సీజన్ లో కరోనా సమయం తో సహా లక్షలాది మొక్కలు గత 13 సంవత్సరాలు గా పంపిణీ చేయడం జరిగింది.. అదనంగా సీడ్స్/ విత్తనాలు కూడా పంచడం జరిగింది.. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం అనేక అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగింది..

మద్యపాన నిషేదం చేయాలి అని. మందు మానిపించే కౌన్సెలింగ్ సెంటర్ లు, ఆల్కహాల్ డి ఎడిక్షన్ సెంటర్లు ప్రభత్వ మెడికల్ కాలేజీ లతో కలిసి ప్రతి మండల కేంద్రం లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్థాయిలో అనేక ప్రాంతాలలో అవగాహన సదస్సు లు నిర్వహించడం జరిగింది.. ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వేలాదిగా కంటి ఆపరేషన్ లు ఉచితంగా చెపించడం జరిగింది. ఇంకా అనేక ప్రభుత్వ కార్యక్రమాలు టిబి –హెచ్ఐవి లేప్రసి – పల్స్ పోలియో, కార్యక్రమాలలో పాలుపంచు కోవడం జరిగింది.. వీటన్నిటికీ న్యూ లక్ష్య ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఆద్వర్యం లో నిర్వహించటం జరిగింది. విద్యార్థులకు అనేక విద్య వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఉన్నత విద్యావంతుడు ు సామాజిక ఉద్యమ కారుడు , సేవాతత్పరత తో కూడిన సమాజ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యం లో చేపట్టడం జరిగింది.. ఉన్నత విద్యావంతుడు, సామాజిక ఉద్యమకారుడు – బహుముఖ ప్రజ్ఞాశాలి గరిడేపల్లి సత్యనారాయణ కు సోషల్ వర్క్ లో డాక్టరేట్ రావడం మంచి పరిణామం..అనేక మంది సేవ సంస్థ లు – నాయకులు విద్యావంతులు గరిడేపల్లి సత్యనారాయణ కు సోషల్ వర్క్‌లో డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు..


# మనిషి ఉన్నదానితో సంతృప్తి చెందాలి

ఖమ్మం: ఒక అడవిలో ఒక జింక ఉంది. ఒక రోజు అది దాహం తీర్చుకోడానికి కాలువ దగ్గరకి వెళ్ళింది. తేటగా ఉన్న నీటిలో దానికి తన ప్రతిబింబం స్పష్టంగా కనిపించింది. అది నీరు త్రాగటం మానేసి తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ నిలబడింది.

'ఆహా! ఎంత అందంగా ఉన్నాను. పెద్ద పెద్ద కళ్ళు, తమలపాకుల్లాంటి చెవులు, బంగారు చుక్కలతో మిలమిల మెరిసే చర్మం ఇంకెవరికైనా ఉంటుందా?

ఇలా తన శరీరంలోని ఒక్కో భాగాన్ని చూసుకొంటూ.. అందంగా వర్ణించుకుంటూ తన్మయత్వంతో నిలబడింది. ఇంతలో దాని దృష్టి కాళ్ళపై పడింది. వెంటనే దాని మొఖం దిగులుగా మారిపోయింది.

నా 'కాళ్ళు ఇలా ఉన్నాయేమిటి? సన్నగా పీలగా! ఇంత అందమైన శరీరాన్ని ఇచ్చిన దేవుడు ఇలాంటి కాళ్ళనెందుకు ఇచ్చాడు'? అని ఎంతో దిగులుపడింది.అప్పటివరకు ఎంతో ఆనందంగా ఉన్న జింక మనసులో బాధ ప్రవేశించింది.'ఆ చిన్న లోపం లేకుండా ఉంటే ఎంతో బాగుండును కదా!' అనిపించింది దానికి.ఇంతలో ఏదో ప్రమాదం రాబోతున్నట్లు పసిగట్టింది.ఎవరో వేటగాడు రహస్యంగా చెట్టు దాపులో ఉన్నట్లు దాని మనస్సు హెచ్చరించింది.కనీసం తల తిప్పి



చూడకుండా ఏ దిక్కు వైపు నిలుచుందో అదే దిక్కున ఒక్కసారిగా పరుగు తీసింది.

వెనుక ఎవరో అనుసరిస్తున్న అడుగుల శబ్దం, చెంగుచెంగున అంగలు వేస్తూ వేగంగా పరుగెత్తింది జింక.అలుపు లేకుండా సురక్షితమైన ప్రదేశం వచ్చే వరకు అలా పరిగెడుతూనే ఉంది.ప్రమాదం తప్పిపోయిందని గ్రహించి పరుగు ఆపేసి ఒక చెట్టు కింద నిలబడి, "హమ్మయ్య! ఎంత గండం గడిచింది?" అనుకుంది. ఆ గండం తప్పించిన తన కాళ్ళ వైపు చూసుకుంది. అంతకు ముందు ఎంతో అందవికారంగా కనిపించిన తన కాళ్ళు ఇప్పుడు బంగారు కడ్డీల్లాగా ఎంతో అందంగా కనిపించాయి. దేవుడు తనకు అలాంటి కాళ్ళు ఎందుకు ఇచ్చాడో తెలిసి తనకు అలాంటి కాళ్ళను ఇచ్చిన దేవునికి కృతజ్ఞతలు తెలుపుకుంది. మనకి ఉన్నదానితో సంతృప్తిని పొందడంలోనే శాంతిని పొందగలుగుతాము. ఏ కారణం లేకుండా, దైవం మనకు ఏదీ ఇవ్వడు. మనకి మంచి కానిది లేదా ఉపయోగం లేనిదీ దైవం మనకు ఎన్నడూ ఇవ్వడు. ఈ సృష్టిలో ప్రతీ జీవికి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాగే ప్రతీ మనిషికీ ఒక ప్రత్యేకత ఉంటుంది. ప్రతీ అవయవానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారికుంటుంది. కనుక మన ప్రత్యేకతను మనం పూర్తిగా వినియోగించుకోవాలి. లేని దానికోసం పాకులాడకూడదు. ఉన్నదానితో సంతృప్తి చెందాలి. దైవానికి కృతజ్ఞతలు చెల్లించుకోవాలి.



## సత్తుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

సత్తుపల్లి ఆర్ సి ,డిసెంబర్ 28 ( వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ, అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం, డాక్యుమెంట్లు, సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని, అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని, లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని, ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పస్తులుంటున్న పంచాయతీ సిబ్బంది

### రెండవ రోజు టోకెన్ సమ్మె

ఖమ్మం,డిసెంబర్ 28 (వాయిస్ టుడే): పస్తులుంటూ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయితీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం సరైనది కాదని కార్మిక సంఘాల ఎఐటియుసి,సిఐటియు, టియుసిఐ, నేతలు తోట రామాంజనేయులు, యన్. నవీన్ రెడ్డి, జి.రామయ్య, మంద వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండల కేంద్రంలో ఎం.డి.వో. కార్యాలయం ఎదుట రెండోవ రోజు పెండింగ్ వేతనాల కోసం కొనసాగుతున్న టోకెన్ సమ్మె శిభిరంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు గత అనేక నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రెండు రోజులు సమ్మె చేయాలి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులను విస్మరించిందని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం తెచ్చి కార్మికులను గందరగోళాని గురిచేసిందని అందుకే గత ఎన్నికల్లో పాలకులకు సరైన గుణపాఠం చెప్పారని పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పంచాయతీ సిబ్బంది విషయంలో ఉలుకుపలుకు లేదని ఎద్దేవా చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో ఉన్న ముగ్గురు మంత్రులు పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ వేతనాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పాత పద్దతిలో కార్మికుల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించంకుంటే రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిరవధికంగా సమ్మె కు సిద్ధం అవడం ఖాయమని హెచ్చరించారు.



## రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్

ఖమ్మం, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే ) ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు మరియు ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్ లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులకు ఈ పథకం వర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే ఐదు లక్షలు కూడా విడతల వారిగా కాకుండా ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పలుచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో రాజకీయ అవకాశవాదం కొద్దిమంది చోటా నాయకులు హడావుడి చేస్తున్నారు అని, ఈ పథకం రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## భద్రాద్రి బ్యాంకు అధిరోహించిన మరో శిఖరం

### ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే ): క్వాలిటీ సర్టిఫికెట్ జారీ చేయు ప్రముఖ సంస్థ, హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రై లిమిటెడ్ వారు, భద్రాద్రి బ్యాంకు వ్యాపార వ్యవహారాలను, అంతర్గత మరియు ఆర్బిఐ పాలసీలను, మేనేజ్మెంట్ మరియు ఎంప్లాయిస్ పని చేయు విధానమును మరియు ఖాతాదారులకు చేయు పలు సేవలను ద్రుష్టిలో పెట్టుకొని ఐ ఎస్ ఓ 9001 : 2015 సర్ట్ ఫికెట్ జారీచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చెరుకూరి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఇది ప్రతి ఒక్కరి సహకారంతో సాధ్యపడిందని, సంస్థను మరింత ముందుకు తీసుకు వెళ్ళటానికి కావలసిన ప్రతి చర్య తీసుకుంటామని ఈ విజయానికి కారకులైన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సందర్భంగా బ్యాంకు సిఇఒ శ్రీ దాసరి వేణుగోపాల్ కి కూడా వారు చేస్తున్న బాధ్యతాయుతమైన సేవలను ద్రుష్టిలో పెట్టుకొని వారికి కూడా ఐఎస్ఒ సర్టిఫికెట్ జారీ చేసిన సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.




## రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కును అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం బ్యూరో, డిసెంబర్ 28 (వాయిస్ టుడే): వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

**రతన్ టాటాకు ఎంపీ నివాళి..**

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో..: టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి బీరువా వితరణ




ఖమ్మం, డిసెంబర్ 28 ( వాయిస్ టుడే ): స్థానిక రమణగుట్ట ప్రాంతంలోని రహమత్ నగర్ కు చెందిన నిరుపేద యువతి వివాహానికి అవామే ఎ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ తరపున యువతి తండ్రి అల్లాబక్ష్ కాగా యువతి బంధువులకు బీరువాను శనివారం అందజేశారు. ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ , అవామే ఎ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ చేతుల మీదుగా బీరువాను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఈ విధంగా నిరుపేదల పట్ల మానవత్వంతో వ్యవహరిస్తూ ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు దేవుడు కూడా మనకు తోడుంటాడని చెప్పారు. మనం మంచి పనులు చేస్తే దేవుడు మనకి మంచి చేస్తాడని పేర్కొన్నారు. అవామే ఎ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుంటుందని తెలిపారు.



## నవాబు పేట్ కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆందోళన

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 28 :జడ్చర్ల బీనవాబు పెట్ మండలం కేంద్రంలో కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయం లో విద్యార్థులు గత 20 రోజుల నుండి ఉపాధ్యాయుల పలు సమస్యలపై సమ్మెకు హాజరవుతున్నారు. విద్యార్థులు విద్యా పరంగా నష్టపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత ఈరోజు 20 రోజుల నుండి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు విద్య పరంగా నష్టపోతారని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమ్మెను తిరస్కరించి ఉపాధ్యాయులను తిరిగి నిధుల్లో చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్, మండల ఎమ్మార్వో, శ్రీనివాస్, ఎస్సై విక్రమ్ తదుపరి అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల వేధింపులు తట్టుకోలేక యువకుని ఆత్మహత్య

### యువకుడి దగ్గర టూ సైడ్ నోట్ కలకలం..

కోరుట్ల వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని నంది చౌరస్తా సమీపంలోని ఇంట్లో మెట్పల్లికి చెందిన కంభంపాటి వినయ్ (35) తండ్రి దామోదర్ ఆర్య వైద్య అను తను గత నాలుగు నెలల నుండి కోరుట్ల పట్టణంలో గల ఐబి రోడ్డు లో ఇంటిలో కిరాయికి ఉండి నివాసిస్తున్నాడు. అప్పుల బాధతో జీవితం పై విరక్తి చెంది తన కిరాయికి ఉంటున్న ఇంటిలో 27-12-2024 రోజున అందా గా ఒకటి గంటల నుండి స్టేజి 28 12 2024 రోజున ఉదయం అందాద ఏడు గంటల మధ్య సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడని మృతుని తండ్రి దామోదర్ ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అల్లునిపై మామ దాడి

### కూతుర్ని ప్రేమ వివాహం చేసుకున్నాడని ఆగ్రహం

కూసుమంచి: గారాబంగా పెంచుకున్న తన కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్నాడని కోపం పెంచుకున్న మామ, అల్లునిపై సీసాతో తీవ్ర దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఖమ్మం నగరంలో శనివారం చోటుచేసుకుంది. కుమార్తె, బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కూసుమంచి మండలం సీత్లాతండాకు చెందిన గుగులోత్ అశోక్ నగరంలోని ఓ మొబైల్ దుకాణంలో పనిచేస్తున్నాడు.



నేలకొండపల్లి మండలం అజయ్‌తండాకు చెందిన బాణోతు మానస హైదరాబాద్‌లో బీటెక్ చదువుతుంది. అశోక్ పనిచేసే దుకాణంలో వీరి మధ్య ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది. విషయం తెలిసిన యువతి తండ్రి వెంకటేశ్వర్లు మానసను మందలించాడు. ఈ క్రమంలో నవంబరు 8న మహబూబాబాద్ జిల్లా బలపాల సమీపంలోని ఓ ఆలయంలో అశోక్, మానసలు వివాహం చేసుకున్నారు. ఇద్దరూ మేజర్లు కావడంతో ఇరు కుటుంబాలకు కూసుమంచి స్టేషన్‌లో పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన కుమార్తెను చదివించాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేయడంతో అశోక్ ఒప్పుకున్నాడు. అయితే కొన్ని రోజులుగా మానస కడుపు నొప్పితో బాధపడుతుండటంతో అశోక్ ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా కడుపులో కణితి ఉందని చెప్పారు. శస్త్రచికిత్స చేయాలనడంతో ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. నగరంలో ఎన్నెస్పీ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఉన్న కుమార్తె, అల్లుని వద్దకు మామ వచ్చాడు. ఈ క్రమంలో ఆవేశంతో రిసెప్షన్ వద్ద స్పిరిట్ సీసాతో అశోక్ తలపై వెంకటేశ్వర్లు బలంగా కొట్టాడు. అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది అడ్డుకుని తీవ్రంగా గాయపడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనపై మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రెండో పట్టణ సీఐ బాలకృష్ణ తెలిపారు.

# ఇల్లందులో 40 వసంతాలు పూర్తి చేసుకున్న జర్నలిజం



ఖమ్మం బ్యూరో , డిసెంబర్ 28 ( వాయిస్ టుడే) : సింగరేణి బొగ్గుగనులకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందిన ఇల్లందులో పాత్రికేయ రంగానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. నాలుగు దశాబ్ధాల క్రితమే ఈ ప్రాంతంలో జర్నలిస్టులు పనిచేసారని తెలుస్తోంది. పాత్రికేయ రంగంలో గత 40 సంవత్సరాల చరిత్ర స్పష్టంగా కనిపిస్తుంది. 1984వ సంవత్సరంలో ఇక్కడ ఐదుగురు జర్నలిస్టులుగా పనిచేశారు. ఇల్లందు, సుదిమళ్ళ తాలూకాలకు కేంద్రంగా వున్న ఇల్లందులో 'ఈనాడు' కు కస్తూరి లక్ష్మీనరసింహం, 'ఇండియన్ ఎక్స్ ప్రెస్', 'ఆంధ్రప్రభ' దినపత్రికలకు యస్.వి. సూర్యనారాయణ, ఆంధ్రజ్యోతి'కి యం.యం. ప్రకాశరావు, 'విశాలాంధ్ర 'కు వి.పోశం, 'ప్రజాశక్తి'కి వై. వినయ్ కుమార్ విలేఖరులుగా పనిచేశారు.

ఇల్లందు అనగానే ఎవరికైన సింగరేణి బొగ్గు గనులు గుర్తుకు వస్తాయి. ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితం పాత్రికేయ రంగం ఎలా వుండేది, వివిధ దినపత్రికలకు విలేఖరులు వార్తలను ఎలా సేకరించి పత్రికా కార్యాలయానికి పంపించేవారు, అప్పటి పరిస్థితులు ఏ విధంగా వుండేవి అనే విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి సహజంగా కలుగుతుంది. ఇల్లందులో అప్పటి పాత్రికేయ రంగానికి సంబంధించిన అనేక విషయాలను వివిధ పత్రికలలో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ యస్.వి. సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు. ఆ రోజుల్లో విజయవాడ నుండి ఇల్లందుకు ఆంగ్ల దిన పత్రిక ఇండియన్ ఎక్స్ప్రెస్, ఐదు తెలుగు దినపత్రికలు- ఈనాడు, ఆంధ్రప్రభ,

ఆంధ్ర పత్రిక, ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, ప్రజాశక్తి వచ్చేవి, అన్ని వార్తాపత్రికలకు విజయవాడ ప్రచురణ కేంద్రంగా వుండేది. విలేఖరులు ప్రతిరోజు ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి పోస్టు ద్వారా పత్రికా కార్యాలయానికి పంపించేవారు. వార్తలను పంపడానికి పోస్ట్ ఆఫీసు ప్రధాన ఆధారంగా వుండేది. అతి ముఖ్యమైన వార్తలను 'ప్రెస్ టెలిగ్రామ్స్' ద్వారా పంపించేవారు. ఆ రోజులలో ప్రజలు తెలుగు దినపత్రికలను ఎక్కువగా చదివేవారు. 1983-84లో ఆంగ్ల దినప్రతిక' ఇండియన్ ఎక్స్ ప్రెస్' ఇక్కడ విశేష ఆదరణ పొందింది. ప్రభుత్వ అధికారులు, కళాశాల లెక్చరర్లు, విద్యావంతులు' ఇండియన్ ఎక్స్ ప్రెస్'ను బాగా చదివేవారు. తెలుగు మాతృభాష కాని అధికారులకు ఇండియన్ ఎక్స్ ప్రెస్' ఎంతో ఉపయోగపడేది. తర్వాత 'ఆంధ్ర పత్రిక'.' ఆంధ్రభూమి', ' డెక్కన్ క్రానికల్" జనత' పత్రికలు ఇక్కడికి వచ్చాయి. 1984 చివర్లో 'ఉదయం' దినపత్రిక పత్రికా రంగంలోకి అడుగుపెట్టింది. 1985లో 'ఉదయం' దినపత్రికకు ఇక్కడ వి.యస్.ఆర్. కృష్ణ విలేఖరిగా పనిచేసారు. ఈ ప్రాంతంలో అప్పుడు కేవలం ప్రింట్ మీడియా మాత్రమే వుండేది. ఎలక్ట్రానిక్ మీడియా లేదు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న సంఘటలను, కార్యక్రమాలను తెలుసుకోవడానికి ప్రజలకు వార్తాపత్రికలే ప్రధాన ఆధారంగా వుండేవి. ఏదైన ఒక వార్త పత్రికలో వచ్చిదంటే అది తప్పకుండా నిజమని ప్రజలు నమ్మేవారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ 1 రోజుల్లో ఇల్లందులో జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదు. పత్రికా కార్యాలయాలు లేవు. టెలిప్రింటర్లు లేవు, కంపూటర్లు లేవు, ఇక్కడ ప్రెస్మీట్స్, ప్రెస్ కాన్ఫరెన్సు వుండేవి కావు. వ్రాతపూర్వకంగా సంతకం చేసి పత్రికా ప్రకటనలు ఇచ్చేవారు కూడా చాలా తక్కువగా వుండేవారు. విలేఖరులే వివిధ శాఖల కార్యాలయాలకు వెళ్ళి వార్తలను సేకరించేవారు. సింగరేణి వార్తలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చేవారు. వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు నిర్వహించే ప్రదర్శనలు, సమావేశములు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమలకు సంబంధించిన వార్తలను సేకరించేవారు. 1984లో ఆంధ్రప్రభ 'బొగ్గుపుట్టి నూరేళ్ళు' అను శీర్షికతో వ్యాసాన్ని, 'ఇండియన్ ఎక్స్ ప్రెస్' లో ఇల్లందు ఏ మైన్ ఆఫ్ నేమ్స్ (ఇల్లందు ఒక పేరుల గని) అను శీర్షికతో ఒక కథనం ప్రచురించారు. అప్పటి విలేఖరి యస్.వి. సూర్యనారాయణ వ్రాసారు. ఇల్లందు పేరును ఇల్లందు, ఇల్లెందు, యెల్లందు, సింగరేణి, బొగ్గుట్ట, ఇల్లందుల పహాడ్ అని రకరకాలుగా పిలుస్తున్న వైవిధ్యాన్నించిన అప్పటి ' ఇండియన్ ఎక్స్ ప్రెస్ ' విలేఖరి గమనించారు. 1984లో భద్రాచలం, కొత్తగూడెంలో పనిచేస్తున్న విలేఖరులు ఇల్లందు వచ్చి స్థానిక విలేఖరులతో కలిసి ఓపెన్ కాస్టు బొగ్గు గనులను సందర్శించారు. ఓపెన్ కాస్టు బొగ్గు గనుల్లో ఉపరితలం నుండి బొగ్గును ఉత్పత్తి చేయడం గురించి సింగరేణి అధికారులు విలేఖరులకు వివరించారు. అప్పుడు సింగరేణి కాలరీస్ కంపెనీ ఇల్లందు ఏరియా ఎడిషనల్ ఛీఫ్ మైనింగ్ ఇంజినీర్ (ఎ.సి.యం.ఇ)గా శ్రీ సి.యస్. పనాస్కర్ పనిచేసారు. ఇల్లందు ఏరియాకు అధిపతిగా ఎడిషనల్ ఛీఫ్ మైనింగ్ ఇంజినీర్ వుండేవారు. ఈ ప్రాంతంలో విలేఖరులకు విధి. నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు వుండేవికావు. పత్రిక స్వేచ్ఛ వుండేది, విలేఖరులు ఎంతో ఉత్సాహంగా పనిచేసేవారు. విలేఖర్లు వ్రాసిందే పత్రికలో వస్తుంది కాబట్టి సమాజంలో వారి పాత్ర ప్రశంసనీయమని ప్రజలు వార్తా పత్రికలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చేవారు. జర్నలిజంను ఎంతో బాధ్యతాయుతమైన వృత్తిగా భావించి విలేఖరులు నిష్పక్షపాతంగా, అంకిత భావంతో విధులను నిర్వర్తించేవారు. ఖమ్మం జిల్లా అవతరించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఉదయం' దినపత్రిక 40 వసంతాల ఖమ్మం జిల్లా అను పేరుతో ఒక ప్రత్యేక సంచికను పుస్తకం రూపంలో ప్రచురించింది. ఈ ప్రత్యేక సంచిక ప్రజల నుండి విశేష ఆదరణను పొందింది. అప్పటి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు కొత్తగూడెం, మణుగూరు ఏరియాలలో 'ఉదయం' దిన పత్రికకు పనిచేస్తున్న విలేఖరుల కోరిక మేరకు 'ఉదయం' దినపత్రిక ప్రత్యేకంగా ' సింగరేణి వాణి' అను పేరుతో ఒక ప్రత్యేక శీర్షికను ప్రారంభించింది. సింగరేణి బొగ్గు గనులకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, యాంత్రీకరణ, కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను గురించి విలేఖరులు వ్రాసిన అనేక అంశాలను 'సింగరేణి వాణి' లో ప్రచురించారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం సింగరేణి సంస్థ గోదావరి ఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ' ది రోల్ ఆఫ్ ప్రెస్ ఇన్ సింగరేణి కోల్ఫీల్డ్స్ ' ( సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో పాత్రికేయుల పాత్ర ) అను అంశంపై గోదావరి ఖనిలో ఒక సెమినార్ను నిర్వహించింది. ఈ సెమినార్లో సింగరేణి కాలరీస్ కంపెనీ ఉన్నతాధికారులు, 'ఇండియన్ ఎక్స్ ప్రెస్' హైదరాబాద్ ఎడిషన్ సంపాదకులు శ్రీ ఆర్.వి. హర్నూర్ పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్కు చెందిన వివిధ ఏరియాలలో వివిధ పత్రికలకు పనిచేస్తున్న పత్రికా ప్రతినిధులు, విలేఖరులు ఈ సెమినార్కు హాజరయ్యారు. ఇల్లందులో గత 40 సంవత్సరాలలో ఎంతో మంది వివిధ దినపత్రికలకు విలేఖరులుగా పనిచేసారు. ఈ ప్రాంతంలో పాత్రికేయ రంగం దినదిన ప్రవర్ధమానమవడంతో పాటు పాఠకుల సంఖ్య కూడా విశేషంగా పెరిగింది. ఇక్కడ ప్రస్తుతం దినపత్రికలతో పాటు పాత్రికేయుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. నాలుగు దశాబ్ధాల క్రితం ఇక్కడ కేవలం ఐదుగురు జర్నలిస్టులే వుండగా ఇప్పుడు ప్రింట్ మీడియాలో వివిధ దిన పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ చానల్స్'కు చాలా మంది రిపోర్టర్లు పనిచేస్తున్నారు. కత్తి కన్న కాలం గొప్పది, సమాజ శ్రేయస్సు కోసం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగానున్న పాత్రికేయుల పాత్ర మరువలేనిది.

ప్రజల సమస్యలను పరిష్కరించటానికి ఎంతో కష్టపడి వార్తలను సేకరించి నిష్పక్షపాతంగా, నిజాయితీతోను, అంకిత భావంతోను విధులను నిర్వర్తించిన పాత్రికేయులు నిజంగా అభినందనీయులు తమ విశేషమైన సేవలతో పాత్రికేయ రంగానికి వన్నెతెచ్చిన జర్నలిస్టుల ప్రతిభను గుర్తించి వారిని మనసారా అభినందిస్తూ వారి మెడలో ఒక అభినందన మందార మాలను వేద్దాం.

## మా టీచర్లు మాకు కావాలి



గాంధారి: సమగ్ర శిక్షా ఉద్యోగుల ఐకాస పిలుపు మేరకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల బోధన సిబ్బంది గత 19 రోజులుగా సమ్మె చేస్తున్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా గాంధారి మండలంలోని రాంపూర్గడ్డ ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన రాణిని కేజీబీవీ తాత్కాలిక ప్రత్యేకాధికారిణిగా నియమించారు. ఆమెతో పాటు గాంధారి జడ్పీహెచ్ఎస్ గణితం టీచర్ రాధాదేవి, హిందీ ఉపాధ్యాయిని నాగలక్ష్మీలను కేజీబీవీకి కేటాయించారు. వారంతా శనివారం పాఠశాలకు రాగానే విద్యార్థినులు విద్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. 'మా టీచర్లు మాకు కావాలి' అంటూ నినదించారు. ఎంఈవో శ్రీహరి అక్కడికి చేరుకొని రెండు గంటల పాటు విద్యార్థులను సముదాయించినా వారు వినలేదు. చివరకు డీఈవో రాజుతో చరవాణిలో మాట్లాడించారు. పాఠశాలలో పనిచేస్తున్న పాత ఉపాధ్యాయులు సముదాయించడంతో చివరకు తరగతి గదుల్లోకి వెళ్లారు. నీటి సమస్య ఉందని ఎంఈవో దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే మోటారు మరమ్మతులు చేయించారు.

## శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

**ముందస్తు ప్రణాళికా, చర్యలతోనే నేరాల అదుపు..**

**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి.**

**శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు..**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**



జగిత్యాల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 28: జగిత్యాల్ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్లు పనితీరుపై,నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పి పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు,దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు,అస్తి నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్,గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగ ఎస్పి మాట్లాడుతూ.. గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును,కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

డిఎస్పి లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పటిష్ట బందోబస్త్, పెట్రోలింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు. సమర్ధవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేరచేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు గా ను అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు,రంగా రెడ్డి,డి సి ఆర్ బి,ఎస్ బి,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,సురేష్ ,నిరంజన్ రెడ్డి,ఆర్ ఐ,కిరణ్ కుమార్,ఎస్.ఐ లు,డీసిఆర్,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం గాంధీచౌక్: వృత్తి శిక్షణ కోసం జిల్లాలో అర్హులు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖాధికారి కస్తాల సత్యనారాయణ శనివారం తెలిపారు. రాష్ట్ర మైనార్టీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అందించే శిక్షణకు 18-35 ఏళ్ల వయసు కలిగి ఉండి, ఇంటర్ ఆపైన చదివినవారు అర్హులు అని చెప్పారు. హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాల్లో మూడు నెలల శిక్షణ ఉంటుందన్నారు. వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలలోపు ఉండాలని తెలిపారు.అభ్యర్థులు దరఖాస్తుతోపాటు ఆదాయ, కుల ధ్రువపత్రాలు, ఆధార్,విద్యార్హత సర్టిఫికెట్లు, 2పాస్పోర్టు సైజ్ ఫొటోలను తమ కార్యాలయంలో అందజేయాలన్నారు.




## దొంగ దొరికాడు

### ఐదేళ్ల క్రితం తప్పించుకొని.. చోరీకి వచ్చి పట్టుబడ్డ వైనం

నారాయణపేట: తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని పట్టుకుని బంగారు, వెండి నగలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ లింగయ్య తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలోని మరికల్, నారాయణపేట, దామరగిద్ద, నారాయణపేట, కోస్గి, మక్తల్ తదితర పోలీస్స్టేషన్ల పరిధిలో ఊట్కూరుకు చెందిన చాపలి భాస్కర్ గత కొన్నేళ్లుగా ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నాడు. రాత్రి వేళలో ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలను చోరీ చేసేవాడు. గతంలో దొంగతనం కేసులో జైలుకెళ్లాడు. గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం కూడా చేశాడు. ఐదేళ్ల క్రితం మహబూబ్నగర్ జైల్లో ఉన్న సమయంలో వైద్యం నిమిత్తం పోలీసు ఎస్కార్ట్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా చాకచక్యంగా తప్పించుకున్నాడు. తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్ కాటేదాన్ ప్రాంతంలో కూలీ పనిచేశాడు. హైదరాబాద్లోని చంపాపేట సరస్వతీనగర్లో నివాసం ఉంటున్నాడు. ఖర్చులకు డబ్బులు చాలకపోవడంతో రెండేళ్లుగా మళ్లీ దొంగతనాలకు అలవాటు పడ్డాడు. శనివారం తెల్లవారుజామున మరికల్లో దొంగతనం చేయడానికి రాగా అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు పట్టుకుని విచారించారు. దీంతో వివిధ ప్రాంతాల్లో 13 చోరీలకు పాల్పడినట్లు తెలపడంతో నిందితుడి నుంచి 284 గ్రాముల బంగారం(రూ.19.40 లక్షలు), 1400 గ్రాముల వెండి(రూ.1.50 లక్షలు), చోరీకి ఉపయోగించే ఇనుప రాడ్, బ్యాగ్ను స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించినట్లు డీఎస్పీ చెప్పారు. కేసు ఛేదనకు కృషిచేసిన మరికల్ సీఐ రాజేందర్రెడ్డి, పేట సీఐ శివశంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాములు, సిబ్బందిని డీఎస్పీ అభినందిస్తూ నగదు రివార్డు అందజేశారు.



## దత్తాత్రేయ స్వామి గుట్టపైకి రోడ్డు

బోయినపల్లి: రాజరాజేశ్వర జలాశయం (మధ్యమానేరు) బ్యాక్ వాటర్లో దత్తాత్రేయ స్వామి గుట్టపైకి భక్తులు చేరుకోవడానికి ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించడానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక దృష్టిసారించారు. గుట్టపైకి అప్రోచ్ రోడ్డు వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో ఇంజినీరింగ్ అధికారులు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరైతే గుట్టపైకి భక్తులు చేరుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

**రూ.4.80 కోట్లతో ప్రతిపాదనలు**

బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామం మధ్యమానేరు జలాశయ నిర్మాణంలో ముంపునకు గురైంది. గ్రామంలోని గుట్టపై స్వయంభూ వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయం ఉంది. జలాశయంలో నీటి నిల్వతో భక్తులు గుట్టపైకి చేరుకోవడం కష్టసాధ్యమైంది. గుట్టపై నిత్య పూజలు నిలిచిపోయాయి. ఏటా ఇక్కడ మూడు రోజులపాటు జయంత్యుత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు. భక్తుల కోసం పర్యాటక శాఖ నుంచి బోట్లను అందుబాటులో ఉంచుతున్నారు. బోటు కాకుండా భక్తులు గుట్టపైకి వెళ్లడానికి శాశ్వత పరిష్కారం కావాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలను కోరారు. మంత్రి పొన్నం ఆదేశాలతో జలవనరుల శాఖ అధికారులు గుట్టపై గతంలో సర్వే నిర్వహించారు. ఇటీవల జరిగిన జయంత్యుత్సవాల సందర్భంగా మంత్రి అప్రోచ్ రోడ్డు విషయమై ఎమ్మెల్యే సత్యంతో కలిసి మధ్యమానేరు ఈఈ జగన్తో చర్చించారు. అప్రోచ్ రోడ్డు కోసం గతంలో సర్వే చేయించామని.. ఇటీవల రూ.4.80 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని ఈఈ తెలిపారు.

## అక్కాచెల్లెళ్లు.. సీఏ సాధించారు!

జహీరాబాద్ : ఛార్టర్డ్ అకౌంటెంట్ కావాలంటే ఎంతో శ్రమించాల్సిందే. ఏ మాత్రం వెనకడుగు వేసినా గట్టెక్కడం కష్టమే. అలాంటి కోర్సు పూర్తి చేసి తమ సత్తా చాటారు జహీరాబాద్కు చెందిన నిఖిత, లిఖితలు. వీరి తల్లిదండ్రులు చిద్రి ఉమ, హనుమాన్. ఓ సోదరి సైతం ఉంది. వ్యాపారం జీవనోపాధి. ఈ ముగ్గురు అమ్మాయిలు చిన్నప్పటి నుంచి చదువులో పోటాపోటీగా రాణిస్తున్నారు. చదువుపై ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహించారు. నిఖిత.. 2017 నవంబరులో సీఏలో ఉత్తీర్ణత సాధించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్లోని ఓ ప్రైవేటు సంస్థలో ఉన్నత ఉద్యోగం చేస్తున్నారు. ఈమె (అక్క) నుంచి స్ఫూర్తి పొందిన లిఖిత తాజాగా వెలువడిన ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 37వ ర్యాంకు సాధించడం విశేషం.ః ప్రాథమిక స్థాయి నుంచి జహీరాబాద్లోనే విద్యభ్యాసం చేసిన లిఖిత చదువులో ముందజే. 2018లో పదిలో 10 జీపీఏ, ఇంటర్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. 2021 చివర్లో సీఏ-ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఆలిండియా స్థాయిలో 27వ ర్యాంకు సాధించారు. ఆ తర్వాత మూడేళ్ల సీఏ ఆర్టికల్షిప్ చదివిన ఈమె గత నెలలో పరీక్షలు రాశారు. తాజాగా ఫలితాలు విడుదలయ్యాయి.









# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

## నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు.. నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

## ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు.. కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ,డిసెంబర్28(ఆర్ఎన్ఎ):** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.













# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

**సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు**

**గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు**

**తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ**

**న్యూఢిల్లీ, డిసెంబర్28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోథ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేందప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

# ప్రణబ్‌కు కనీసం సంతాపసభ పెట్టలేదు

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. ఈ విషయంలో కాంగ్రెస్ తనను తప్పుదోవ పట్టించిందని కూడా ఆరోపించారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం ఏర్పాటు చేసి సంతాపం తెలపడం పార్టీ సంప్రదాయంగా లేదని ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ఆనాడు తనతో చెప్పారన్నారు. కాగా, తన తం డ్రి ప్రణబ్ డైరీని చదవగా అది నిజం కాదని తెలిసిందని ఎక్స్ వేదికగా అ న్నారు. రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ మరణించినప్పుడు నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశమైనట్లు డైరీలో ఉందని తెలిపారు. దిగంగత ప్రధాని పీవీ నరసింహారావును సైతం కాంగ్రెస్ పార్టీ అవమానించిందని శర్మిష్ఠ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారు సంజయ్ బారు రాసిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' అనే పుస్తకాన్ని ఆమె ప్రస్తావించారు. అందులో 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ పీవీ నరసింహారావు స్మారక చిహ్నాన్ని నిర్మించలేదన్నారు. దీంతోపాటు ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో కాకుండా స్వస్థలమైన హైదరాబాద్‌లో జరపాలని కాంగ్రెస్ ఆదేశించిన విషయం ఆ పుస్తకంలో ఉందని చెప్పారు.

# దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

**రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం**

**న్యూఢిల్లీ,డిసెంబర్28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

# మన్మోహన్‌ను భారతరత్నతో గౌరవించాలి: జీవన్ రెడ్డి వినతి

**హైదరాబాద్, డిసెంబర్28:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవిం చడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.